కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656
తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 357 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఏప్రిల్ 05, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## సమగ్ర విధాన పత్రం రూపొందించాలి

- విద్యా కమిషన్‌ను ఆదేశించిన సీఎం ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు):** రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడ బోదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా, ఆచరణ యోగ్యంగా విధాన పత్రం ఉండాలని చెప్పారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకు రావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఐసీసీసీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షిం చారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని, ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సూచించారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా

వివరాలు 2లో

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

- చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ



**న్యూఢిల్లీ,04(తెలుగు-వెలుగు):** వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విప క్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభ లు ఈ బిల్లును ఆమోదించాయి.

వివరాలు 2లో

## కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

- సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ



**హైదరాబాద్, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు):** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

వివరాలు 2లో



## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

- రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం

**హైదరాబాద్, 04(తెలుగు-వెలుగు):** హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని

వివరాలు 2లో

## కొనుగోలు కేంద్రాల వద్ద చర్యలు చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు):** తెలుగు రాష్ట్రాలో నిన్న వర్షం బీభత్సం సృష్టించింది. ఇటు తెలంగాణ, అటు ఏపీలో వడగండ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వడండ్ల వాన దాటికి పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగా యి. కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షా ల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను అందించాలని అగ్రికల్చర్ అధికారు లకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక.. పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచినట్టు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ గోడౌన్‌లలోకి తరలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లోనూ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. వర్షాల పట్లా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

- ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు



**హైదరాబాద్, 04(తెలుగు-వెలుగు):** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో

వివరాలు 2లో



## చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం 'లోగో'

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

- గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు):** హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల

వివరాలు 2లో



## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలు

**నాగర్ కర్నూల్,04(తెలుగు-వెలుగు):** జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ వద్ద సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు గురువారంతో పూర్తవడంతో శుక్రవారం నుంచి మట్టి తొలగింపు పనులను ముమ్మరం చేశారు. సొరంగం నుంచి ఉబికి వస్తున్న ఊట నీటిని తోడిపోస్తూ స్టీల్, వ్యర్థాలను బయటకు తరలిస్తున్నారు. శుక్రవారం టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు
- సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి



**హైదరాబాద్,04(తెలుగు-వెలుగు):** నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియు తంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించి న సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ..

వివరాలు 2లో



# చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం 'లోగో'

● ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు): వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం లోగోను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల వైస్-ఛాన్సలర్ల సమావేశం అనంతరం ముఖ్య మంత్రి ఈ లోగోను ఆవిష్కరించారు. ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొ.గంటా చక్రపాణి, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీ ప్రొ.గంగాధర్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర విధాన పత్రం రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ(లోక్‌సత్తా జేపీ) వివరించారు. విద్యా వ్యవస్థలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు, డా.చారుకొండ వెంకటేష్, కె.జ్యోత్స శివా రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

## శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు): శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగు తున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

(మొదటి పేజీ తరువాయి)

తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లు అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

## కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండీఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణ చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంసం కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడికే అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలును లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కవేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ, మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. సమీక్షలో ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాసులు, జీఎస్ఐ అధికారులు రాజ్ కుమార్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)



శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన నలు జరుగకు ండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షి స్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హను మాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీపులో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

## అమెరికా నుంచి 682 మంది వెనక్కి రాక

● పార్లమెంటుకు నివేదించిన కేంద్రమంత్రి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు): డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 682 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. ట్రంప్ ఇప్పటికే అనేక దేశాలకు చెందిన అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలోకి వచ్చిన, నివసిస్తోన్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి ఇప్పటి వరకుమనదేశానికి చెందిన వారు 682 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన వారే కావడం గమనార్హం. వారిని అమెరికా సరిహద్దుల్లోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిరిగి పంపారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి వచ్చే రెమిటెన్స్ పైనెలాంటి ప్రభావం ఉండదని మంత్రి వెల్లడించారు. అక్రమ వలసలకు కారణమవుతోన్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఏజెంట్లు ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# జింకలపై కుక్కల దాడులు



హైదరాబాద్, ఏప్రిల్ 04(తెలుగు-వెలుగు): హెచ్‌సీయూ భూముల్లో చెట్లను తొలగించడంతో అందులోని వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుంది. వందలాది జింకలు, వేలాది నెమళ్లకు ఆవాసాలు లేకుండాపోయాయి. దీంతో జింకలు, నెమళ్లపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయి. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
05 ఏప్రిల్ 2025





## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

### - తెల్ల రేషన్ కార్డుకు సన్న బియ్యం పంపిణీ: నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ధనవంతులు తినే సన్నబియ్యాన్నె పేదలకు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని, అందుకే రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెద్దశంకరం పేటలో శుక్రవారం ఆయన సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం చరితాత్మకమని కొనియాడారు. త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డు పంపిణీ చేస్తామని తెలిపారు. వచ్చే నెల నుండి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తామని వెల్లడించారు. రాజకీయాలకు ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలని ఆదేశించారు. రాయిని మధుసూదన్, నారాగౌడ్, సత్యనారా యణ, ఆర్ఎన్ సంతోష్, ఇన్చార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీడీవో విఠల్ రెడ్డి, డీలర్ పండరి, సుదర్శనం, తదితరులున్నారు.

## కూకట్పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని కుకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతా రాముల చిత్రపటానికి వేద మంత్రోచ్ఛరణల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమయ్య, కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డిల తో పాటు కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాద ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో శుక్రవారం సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ రావులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు





**తెలుగు-వెలుగు: చేర్యాల ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో ఒక్క రోజు రైతు సత్యాగ్రహ దీక్ష వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన దీక్ష కు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని అన్ని జిల్లా లనుండి పెద్ద సంఖ్యలో నాయకులు తరలి వెళ్ళినారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ వందశాతం రైతు రుణమాఫీ వెంటనే చేయాలని, పంటలకు గిట్టుబాటు బాటు ధరలు ఇవ్వాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, భూమి రికార్డుల లో ఉన్న సమస్య లను పరిష్కరించాలని, రైతు భరోసా నిధులు పూర్తి స్థాయి లో విడుదల చేయాలనీ, కరెంటు సమస్య లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇట్టి దీక్షలో రైతు అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి లతో పాటు జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షులు సౌడ రమేష్ గారి నాయకత్వం లో పార్టీ నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, నర్ర మహేందర్ రెడ్డి, కర్క తిరుపతి రెడ్డి, కుర్రారం బాలనర్సయ్య, దేవర చెంద్రారెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి: కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన1,03,250 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిదినీ శుక్రవారం పంపిణీ చేశారు.మూసాపేట్ కి చెందిన నరసింహ చారి కి 60,000/- చెక్కు, బాలనగర్ కి చెందిన సరోజ .బీరగోని కి 39,000/ చెక్కు అల్లాపూర్ కి చెందిన రైనీ.భూలక్ష్మి కి 42,500/- చెక్కులు మంజూరవగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్ , మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్ , ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్వైకల్ క్యాన్సర్ మహమ్మారిని వ్యాక్సిన్‌తో పూర్తిగా నివారించవచ్చు...

### ● రాందేవ్ ఆసుపత్రి యాజమాన్యం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాందేవ్ ఆసుపత్రి, కార్నర్ స్టోన్ అనే సాఫ్ట్ వేర్ సంస్థ సంయుక్తంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఇచ్చారు. రిక్షా పుల్లర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు సుమారు 200 మంది పాల్గొని ఈ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు విక్రం దేవ్ మాట్లాడుతూ నేటి బాలికలను ఆరోగ్యవంతంగా పెంచితే భవిష్యత్ తరాలు, సమాజం ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతాయన్నారు. పేషెంట్ కి ప్రాణాపాయ స్థితి లో కృత్రిమం గా శ్వాస ను అందించే వెంటిలేటర్ మానిటర్ తో కలిపి రూ. 24 లక్షల రూపాయలను కార్నర్ స్టోన్ సంస్థ ఆసుపత్రికి విరాళం ప్రకటించిందన్నారు. డాక్టర్ మీరా రావు మాట్లాడుతూ సమాజంలో ని నిరుపేదమహిళలు స్త్రీ సాధికారతను సాధించాలని సూచించారు. వ్యాక్సినేషన్ అనేది ప్రాథమిక నివారణ అని, హెచ్ పి వి కోర్టేస్ట్ అనేది రెండో నివారణ వీటి మీద కూడా అతి తక్కువ రుసుముతో అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి అయ్యే అధిక ఖర్చులను నివారించడానికి రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు తన వంతు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్నర్ స్టోన్ సాఫ్ట్ వేర్ సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్తా, కిరణ్ తనికెళ్ళ, భార్గవి, కె నిశిల్, పవన్,కోర్ కమిటీ సభ్యులు హర్ష పీటర్ జై తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన న్యాయవాది మోహీద్ పటేల్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 04:** జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన భోజీ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది మోహీద్ పటేల్. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, కార్యదర్శి నరసింహా రావు, సహాయ కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, కోశాధికారి సాయిలు, కార్యవర్గ సభ్యులు జి. నర్సా రెడ్డి, ఆనంద్ స్వరూప్ షెట్కార్, లక్ష్మణ్ రావులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మారుతి రెడ్డి, న్యాయవాదులు సుధాకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ● ఉమ్మడి జిల్లా కార్గో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇసాఖ్



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** ఆర్టీసీ అధ్వర్యంలో కొనసాగుతున్న కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా కార్గో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇసాఖ్ అన్నారు.శుక్రవారం పెద్దశంకరంపేటలోని ఆర్టీసి బస్టాండ్లోని కార్గో సెంటర్ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి తలంబ్రాలు, ముత్యాలను కార్గో ద్వారా ఇంటి వరకు అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఉమ్మడి జిల్లాలో 20 కార్గో సెంటర్ల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఎక్స్క్యూటీవ్ శివశంకర్, రీజినల్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, పేట కార్గో సిబ్బంది వైద్యనాథ్. గ్రామస్థులు గుడి చంద్రశేఖరశర్మ తదితరులున్నారు.

## శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల 34వ వార్షిక బ్రహ్మోత్సవం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానంలో జరిగిన శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల 34వ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరిపై ఉంటుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ ప్రెసిడెంట్ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, దేవినేని ప్రసాద్, నాని మరియు నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ప్రసాద్,కృష్ణంరాజు,మల్లయ్య ,అల్లం మహేష్, హరికృష్ణ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి 34వ వార్షికోత్సవ వేడుకలు...

### ● సతీ సమేతంగా పాల్గొని పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ వివేకానంద నగర్ లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఈనెల 2'వ తేదీ నుంచి 34'వ వార్షిక బ్రహ్మోత్సవములు అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సతీసమేతంగా శ్రీవర్ల శాంతి కళ్యాణ మహెూత్సవములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ కృపాకటాక్షాలకు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం ఆలయ ప్రాంగణం నందు నిర్వహించిన అన్న సమారాధన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. లోకకళ్యాణార్థం నిర్వహించే శ్రీవారి కల్యాణంలో పాల్గొన భక్తజనులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, 6'వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో ఎక్కడికక్కడ ప్రతి ఒక్క హిందువు తప్పనిసరిగా కళ్యాణ ఉత్సవంలో పాల్గొనవలసిందిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కోరారు.

## ఘనంగా మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ జన్మదిన వేడుకలు...

### ● శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలనీ మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ జన్మదిన సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆయనని కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్వే మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో,కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకేల్ సంజీవరావు రేష్మ దేవ సహాయం రవి,శ్రీధర్ చారి రాజు ముదిరాజ్ శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి,మోయిస్,తదితర నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





# రాజారాంతాండలో సన్న బియ్యం పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 04:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాంతాండ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటుతున్నా సన్న బియ్యన్ని లబ్ధిదారులకు తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్శురామ్.మాజీ ఉప సర్పంచ్ ముంగిలాల్, మాజీ సర్పంచ్ ఖిరునాయక్, డీలర్ రవీందర్ ఆధ్వర్యంలో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్శురామ్ మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం నూతన సంవత్సరం (ఉగాది )కానుకగా ఇవ్వడం సంతోషమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ జాదవ్ రవీందర్ తో పాటు తాజా మాజీ సర్పంచ్ లు పల్లవి పర్శురామ్, ఖిరు నాయక్ ఉప సర్పంచ్ ముంగిలాల్ లక్ష్మణ్ మనిరామ్, నాందేవ్, ధుమ,జాదవ్ బాబుసింగ్ కిషన్, బాబుసింగ్, రాంకిషన్, బల్దేవ్, రాజు, రవీందర్, సురేష్, సదాశింగ్, భీమా, రాథోడ్, రవీందర్. శంకర్, అశోక్, గోపాల్,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుల అహంకార ధోరణి



**ఏర్గట్ల.. తెలుగు వెలుగు(ఏ ర్గట్ల మండలం):** తోర్తిగ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా తొర్తి గ్రామంలో నిర్వహించిన పాదయాత్రలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అవమానించారని డిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇరిగేలా గణేష్ తొర్తి గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర చేస్తూ పక్కపక్కనే ఉన్న గాంధీ విగ్రహానికి పూలదండ వేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేయకుండా అవమానించారని వాళ్ళ అసలు రూపము బయటపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ కో ఆప్షన్ నెంబర్ అజ్మత్ బి ఆర్ ఎస్ నాయకులు ఆమ్జాద్ పేపర్ భూమన్న రాజ్ కుమార్ సుదర్శన్ పాల్గొన్నారు.

# మనస్థాపంతో మహిళా ఆత్మహత్య

**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** తన పేరు మీద ఉన్న పొలం పన్ను కట్టడానికి తన తండ్రి వెళ్ళగా ఆ పొలం వేరే వారి మీద ఉందని తెలియడంతో అనపర్తికి చెందిన నల్లమిల్లి సురేఖ మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందని ఎస్ ఐ శ్రీను నాయక్ తెలిపారు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ 2021లో సురేఖ తండ్రి రెండు ఎకరాల వ్యవసాయ భూమిని నలుగురికి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని కానీ తన వాటా భూమి వేరొకరికి పేరు ఉందని తెలియడంతో ఆత్మహత్యాయత్నం చేసిన సురేఖ ను భర్త భక్తుడు రెడ్డి, అల్లుడు రాయవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యం అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ చెప్పారు.



# ఏప్రిల్ 5న నారాయణపేటలో జరిగే, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ (TUCI అనుబంధం) రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి



**ఏర్గట్ల, 04(తెలుగు వెలుగు):** ఏప్రియల్ 5 న నారాయణపేటలో జరిగే, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ (TUCI అనుబంధం) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ, ఎర్గట్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూలర్ కామారెడ్డి సంయుక్త జిల్లాల నాయకులు జి.కిషన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (TUCI అనుబంధం), గ్రామపంచాయతీ కార్మికులకు అండగా నిలిచి, వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు.మండల, పంచాయితీ కార్మికుల పక్షాన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమించిందని, ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెండవ మహాసభలు నిర్వహించి, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోబోతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీల్లో సుమారు 60,000 మంది పంచాయితీ కార్మికులు మల్టీపర్పస్ విధానంలో పనిచేస్తున్నారని, వీరికి నెలకు కేవలం 9500 /- రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అవి కూడా నెల నెలా ఇవ్వటం లేదని అన్నారు. ఈ 9500/- రూపాయల జీతం తో ఆ యొక్క కార్మికుని కుటుంబం ఎట్లా బ్రతుకుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది కాంట్రాక్ట్ జీవో ప్రకారం కాదు, ఔట్సోర్సింగ్ జీవో ప్రకారం కాదు, ఏ జీవోలు వర్తించని వారి కోసం, జిల్లా కలెక్టర్లు నిర్దేశించిన వేతనం కూడా పంచాయతీ కార్మికులకు అందటం లేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ వేతనాలు ఇచ్చి గ్రామ పంచాయితీ కార్మికుల శ్రమను దోసుకుంటున్నారని విమర్శించారు. గ్రామపంచాయితీ లో పనిచేస్తున్న వర్కర్స్ అత్యంత పేదవారని, సామాజికంగా వెనుకబడ్డ వర్గాల వారని ఇలాంటి వారికి చేయూతనిచ్చి ఆ కుటుంబాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం 15000 /- , 19500/- , 22,750/- , చొప్పున గ్రామ పంచాయితీ వర్కర్ల్కు కు పెంచి అమలు చేయాలి. మల్టీ పర్పస్ జీవో 51రద్దు చేసి,గ్రామ పంచాయితీ లో పనిచేసే ప్రతి కార్మికునికి PF, ESI , గ్రాట్యూటీ , 10 లక్షల ఇన్సూరెన్స్ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి. సాధారణ మరణానికి 5 లక్షలు ఇవ్వాలి. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని రకాల సెలవులు అమలు చేయాలి. నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా నెల నెలా వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలి. గ్రామపంచాయితీ ల లోని గ్రామాలు ప్రజలు ఈరోజు శుభ్రంగా, అంటూ వ్యాధులు రాకుండా ఉన్నారంటే కార్మికుల శ్రమ వలనే అనేది ప్రభుత్వం గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, భూస్వామ్య వర్గాలకు అధిక లాభాలను దోచిపెట్టె విధానాన్ని పెంపొందించడం కోసమే 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను వెట్టి బానిసలుగా మార్చిందన్నారు. కార్మిక వర్గంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూక్కు ముడిగా దాడి చేస్తున్న కాలంలో మన మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల్లో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్మికులను విజయాల వైపు నడిపించే పద్ధతిలో కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్,,గంగారాం. భూమన్న..గంగామణి. నాగభూషణం. సాయక్క. మమిడి. గంగుబాయా, రాజమణి., డ్రైవర్ గంగన్న. తదితరులు పాల్గొన్నారు...

# అనారోగ్య సమస్యలతో వృద్ధుడు ఆత్మహత్యాయత్నం



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న అనపర్తికి చెందిన వృద్ధుడు సత్తి రామారెడ్డి ఆనారోగ్య సమస్యలను తట్టుకోలేకస్థానిక ధరణి కోట శివాలయం వద్ద శుక్రవారం ఎర్రకాలువ రేవులో దిగి ఆత్మహత్యాయత్నం చేసుకోనేందుకు ప్రయత్నించగా పోలీసులు ఇటుకలబట్టీ కార్మికులు సహాయంతో రక్షించారు.కాలువలో మునుగుతూ, తేలుతూ కొట్టుకుపోతుండగా కెనాల్ రోడ్డు మీదుగా వెళ్తున్న కొంతమంది ప్రయాణికులు వెంటనే కాల్ సెంటర్ కి సమాచారం అందించడం వెంటనే కాల్ సెంటర్ నుండి అనపర్తి పోలీస్ స్టేషన్కు సమాచారం అందడంతో రైటర్ శంకర్ ఎస్ ఐ శ్రీను నాయక్ కి తెలపడంతో ఎస్ఐ శ్రీను నాయక్, రైటర్ శంకర్ బట్టి కార్మికుల సహాయంతో సపర్యలు చేసి 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.దీంతో వృద్ధుడు ప్రాణాపాయం నుంచి బయట పడటం జరిగింది. వృద్ధుని రక్షించిన ఎస్సై శ్రీను నాయక్, రైటర్ శంకర్, బట్టి కార్మికులను పలువురు అభినందించారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని కలిసిన తిరుమలాపూర్ రైతులు





**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ పిడి గ్రామంలో రైతులు శుక్రవారం రోజున తిరుమలాపూర్ పిడి రైతు పరస్పర సహాయ సహకార సంఘం లిం డైరెక్టరులు ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలవడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమలాపూర్ గ్రామం లోని రైతులు ముందుకు వచ్చి వరి ధాన్యం పోసుకోవడానికీ గ్రామం లో స్థలం లేకపోవటం తో అందరు కలిసి 4.06 ఎకరాల భూమి1.14 కోట్లతో కొనుగోలు చేసుకోవడం మరియు ప్రభుత్వ నిబంధనలకి లోబడి సొసైటీ ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రశంసించారు. అలాగే సొసైటీ యొక్క అభివృద్ధి కోరకు ప్రభుత్వ%శీ% నుండీ కావాల్సిన సహాయ సహకారాలు అంధిస్తాము అని హామీ ఇచ్చారు.అధేవిధంగా ఈ సంవత్సరం నుండి వరిధాన్యం కొనుగోలు కేంద్రం బాధ్యతలు తిరుమలపూర్ సొసైటీ కి అప్పగిస్తున్నట్టు అధికారపూర్వకంగం హామి ఇచ్చారు.

# షాద్ నగర్‌లో ఆర్ఎంపీల పరుగో పరుగు..!

- ఎమ్మెల్యే గారు కాపాడండి..
- ఎమ్మెల్యే శంకర్ వద్దకు పరుగులు తీసిన ఆర్ఎంపీలు, పీఎంపీలు
- పత్రికల్లో మాపై వార్తలు రాస్తున్నారంటూ మొరపెట్టుకున్న ఆర్ఎంపీలు
- కాపాడండి మహాప్రభో అంటూ దీర్ఘాలు తీసిన ఆర్ఎంపీలు
- ఆర్ఎంపీల తీరుపై ఎమ్మెల్యే శంకర్ గుస్సా ..
- ఎవరి పరిధిలో వారు వైద్యం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచన..
- వారం రోజులపాటు నిరంతరం దాడులు జరుగుతాయా.. అధికారులు తోక ముడుస్తారా...?




**షాద్ నగర్:** కాపాడండి మహాప్రభు అంటూ షాద్ నగర్ పట్టణంలో ఆర్ఎంపి పిఎంపి వైద్యులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వద్దకు పరుగులు తీశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయలక్ష్మి సారాధ్యంలో పట్టణంలో అనేక ప్రైవేట్ క్లినిక్ లపై దాడులు నిర్వహించారు. 4 క్లినిక్లను సైతం సిజ్ చేశారు. పరిధికి మించి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో నిత్యం చెలగాటం ఆడుతున్న వైనంపై ఇటీవలే మీడియాలో వరుస కథనాలు ప్రచురితం అవుతున్నాయి. దీనిపై కన్నీరుగా చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులకు దిగారు. పట్టణంలోని కీర్తి పాలి క్లినిక్, మనశ్విని, ఇంకా మరో రెండు క్లినిక్ లను సీజ్ చేయడం జరిగింది. అయితే వారం రోజులపాటు ఈ దాడులు నిరంతరంగా జరుగుతాయని జిల్లా అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు హెచ్చరించడంతో గత్యంతరం లేక ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వద్దకు పరుగులు తీశారు. కాపాడండి మహాప్రభు అంటూ వేడుకున్నారు. పత్రికల్లో తమపై వార్తలు రాస్తున్నారని దీని ఫలితంగా దాడులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ముందు వాపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సదర్ వైద్యులకు ఘాటుగానే సమాధానం ఇచ్చారు. పరిధి దాటి వైద్యం చేయడం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి అధికారుల సూచన సలహాలతో ప్రాథమిక వైద్యం చేయాలని ఆసుపత్రులను పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం సబబు కాదని ఎమ్మెల్యే శంకర్ హితవు పలికారు. అంతేకాదు జరుగుతున్న ఘటనల్లో అమాయక ప్రజలు చికిత్స పేరుతో వచ్చి ప్రాణాలు కోల్పోతున్నారని ఇవి సమంజసనీయం కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరి పనులు వారు చేసుకుంటారని ఇందులో తమ ప్రమేయం ఏముంటుందని వారికి నచ్చజెె చెప్పారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని పరిధి దాటి వైద్యం చేయకూడదని పేర్కొన్నారు. ఇక **మీడియాలో రాస్తే నేనేం చేయను..** మీడియా ప్రతినిధులు వాస్తవాలు ప్రతిబింబిస్తారని, వాళ్లు వాస్తవాలు రాస్తే నేనేం చేయగలను వారిని నేను నివారించలేను అంటూ ఎమ్మెల్యే శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు బాధితులు ఎమ్మెల్యే ముందు మీడియా పై ఫిర్యాదులు చేయడానికి ప్రయత్నించారు. అయితే ఎమ్మెల్యే వెంటనే వారికి సమాధానం చెబుతూ మీడియాలో వాస్తవాలే వస్తాయని దానికి తాను ఏం చేయలేనని స్పష్టం చేశారు. మీరే మారే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పారు. పరిధి దాటి వైద్యం చేస్తే ఎవరైనా రాస్తారని వారికి తాను ఏం చెప్పబోనని అన్నారు. **ఎమ్మెల్యేను కలుసుకున్న జిల్లా వైద్య శాఖ అధికారి ..** శుక్రవారం నాటకీయ పరిణామాల మధ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎమ్మెల్యేను కలుసుకున్నారు. పట్టణంలో నాలుగు అనుమతి లేని ఆసుపత్రులను సీజ్ చేసిన తరుణంలో ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులు ఎమ్మెల్యే శంకర్ ను ఆశ్రయించగా అదే సమయంలో డిమాండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి తదితర బృందం ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన విషయాలను వారి ద్వారా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ప్రైవేట్ క్లినిక్ లలో ఇలాంటి క్వాలిఫైడ్ డాక్టర్లు లేకుండా వారి పేర్లతో ఆసుపత్రులు చలామణిలో ఉన్నాయని అలాంటి వాటిపై కొరడా జలపిస్తున్నట్లు తెలిపారు. **ఇప్పుడేం జరగబోతుంది..?** ఎమ్మెల్యే శంకర్ ముందరే ఓవైపు ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులు మొం`పెట్టుకుంటుండగా అక్కడికి చేరుకున్న ఆరోగ్యశాఖ అధికారులు అందరూ అక్కడే పోగయ్యారు. దీంతో అధికారులు వారం రోజులపాటు పట్టణంలో నిజాయితీగా దాడులు జరుపుతారా లేక తోక ముడుస్తారా తెలియాల్సి ఉంది. ఎందుకంటే ఈ అంశం రాజకీయంగా ఇప్పుడు మారబోతుంది. ప్రైవేట్ వైద్యులు కొందరు కూడా ఎమ్మెల్యేలు కలిసే ప్రయత్నం చేస్తున్నారు. గల్లీ గల్లీలో విచ్చలవిడిగా వెళుతున్న అనుమతి లేని దవాఖానాలతో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులకు చెడ్డ పేరు వస్తుంది. ఈ నేపథ్యంలో క్వాలిఫై డాక్టర్లు కూడా ఇటీవల ఫిర్యాదులు చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూడా ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. క్వాలిఫైడ్ డాక్టర్లు కాకుండా అన్ క్వాలిఫైడ్ వాళ్లు కూడా వైద్యం చేస్తూ వైద్య రంగాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని వారు అంటున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే ఏం చెప్పారు అధికారులు ఏం చేస్తారు ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయా లేక చల్లేకినం గాడియా తెలియాల్సి ఉంది..!

తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
శనివారం, 05 ఏప్రిల్ 2025



# సన్నబియ్యం పథకం పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

**• సన్న బియ్యం పంపిణీ చేసిన పసునూరి మనోహర్**



**హనుమకొండ, ఏప్రిల్ 4:** దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం ప్రారంభించి, పెద్దవాళ్లు, చిన్నవాళ్లు అని తేడా లేకుండా.., ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలనే ఆకాంక్షను కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని, ఇది పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ అన్నారు. శుక్రవారంతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం పథకం బాపూజీ నగర్ రేషన్ షాపు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ పాల్గొని సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలలో మేనిఫెస్టోలో పెట్టని, సన్న బియ్యం పేదలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సన్నబియ్యం పథకాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పంపిణీ చేయించడం జరుగుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని తెల్లకార్డు దారులందరికీ కాంగ్రెస్ పార్టీ ఉన్నంతవరకు ఈ పథకం కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వము దొడ్డు బియ్యం ఇచ్చి ప్రజలకు అందుబాటులో లేకుండా చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సన్నబియ్యం ఇస్తామని ప్రకటించినట్లుగానే ప్రజలకు సన్న బియ్యం అందించే పథకాన్ని ప్రారంభించినారు. అదే విధంగా బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రకటించారని, త్వరలోనే రేషన్ షాప్ ల ద్వారా పంపిణీ జరుగుతుందన్నారు.ప్రజలు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టాలని పసునూరి మనోహర్ అన్నారు. 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మహిళలకు వడ్డీ లేని రుణాలు రైతులకు రైతుబంధు రైతు భరోసా సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్ ఒక సంవత్సరంలోని 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని, నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని పసునూరి మనోహర ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# శ్రీపతిపల్లి, మల్కాపూర్, చిన్నపెండ్యాల గ్రామాలలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీహరి

**• సన్న బియ్యం పంపిణీ చేస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం • నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు అందించడమే ప్రధాన ఎజెండా • 3నెలలలో మల్లన్న గండి లిఫ్ట్-1 పనులు పూర్తి చేస్తా**









**హనుమకొండ, ఏప్రిల్ 4 :** చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, మల్కాపూర్, చిన్నపెండ్యాల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు రూ. 2 రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ లేఖలో కూడా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి రూ. 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుండ నిండా అన్నం ఉన్నప్పుడే తల్లీ పిల్లలకు కడుపు నిండా అన్నం పెడుతుందని కొండలో సరిపడినంత అన్నం లేనప్పుడు కొసరి కొసరి పెట్టాల్సి వస్తుందని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి కూడా అలానే ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. ఒక పక్క రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా, అప్పులకు మిత్తిలు కట్టలేని పరిస్థితి నెలకొన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను ఆపడం లేదని వివరించారు. రాబోయే 3నెలలో మల్లన్న గండి లిఫ్ట్ -1పనులను పూర్తి చేసి వర్షాకాలంలోపు చిల్పూర్, వేలేరు మండలాలకు సాగు నీరు అందిస్తానని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది లోపు దేవాదుల పనులను పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయిని దేవాదుల ఎత్తిపోతల పథకం అని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గప్రజల ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు.అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సారమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**హనుమకొండ, ఏప్రిల్ 4 :** హాసన్పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన హాసన్పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజనీ తల్లి బండి సారమ్మ దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని, సారమ్మ చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, డైరెక్టర్ హసన్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతపాక సునీత, మండల మహిళా అధ్యక్షురాలు జోరికపుల, నాయకులు వీసం సురేందర్ రెడ్డి, రామంచ ఐలయ్య, యూత్ నాయకులు జట్టి యుగేందర్, మంద రాజు, నితిన్ రెడ్డి, తోపా టు మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## యుఎంఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన కాంగ్రెస్ నాయకులు

**గంగాధర, ఏప్రిల్ 4:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో నిర్వహించిన యు ఎం ఎల్ సీజన్ 9 క్రికెట్ టోర్నీ కి గంగాధర మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాసరెడ్డి స్పాన్సర్ చేశారు.ఈరోజు తుది పోరులో మొదటి బహుమతి సాధించిన మోతె మధు టీమ్,రెండవ బహుమతి సాధించిన పల్లె రమేష్ టీమ్ లకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, డైరెక్టర్ గరిగంటి కరుణాకర్, రోమాల రమేష్ ,దుబ్బసి బుచ్చయ్య బూరుగు గంగన్న , రేండ్ల రాజిరెడ్డి ,రాచమల్ల భాస్కర్,ముద్దం నగేష్, బొల్లాడి శ్రీనివాసరెడ్డి ,మోతే నరసింహారెడ్డి, ఆళ్ల విజేందర్ దొంతుల శీను పాల్గొన్నారు.





# పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీక సన్న బియ్యం పథకం

**హనుమకొండ, ఏప్రిల్ 4 :** దేశంలో ఎక్కడా లేనివిధంగా, తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రారంభించి, పేదవారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశం మేరకు శుక్రవారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణి ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట స్పెషల్ ఆఫీసర్ డి డబ్ల్యు ఓ రాజమణి, నల్లబెల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, కుల్ల యాకాంతం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రము చేయని, ఒక గొప్ప మహోత్తర కార్యక్రమాన్ని పేదల కొరకు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేదలు మూడు పూటలా కడుపునిండా పట్టేదన్నం రేషన్ షాపల ద్వారా అందివ్వాలనే లక్ష్యంతో ప్రారంభించారన్నారు. అదేవిధంగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమం లో వరంగల్ జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం కృషి చేసేదే కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి లో అన్ని రంగాల్లో దుసుకెళు న్న తెలంగాణ రాష్ట్రం. పేద ప్రజల ఆత్మగౌరవం కొరకు ఏ కార్యక్రమమైన చేయడం కొరకు ప్రభుత్వం ఏ విషయంలోనూ వెనుకడబోదన్నారు. ఈ కార్యక్రమం లో నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, ఇందిరమ్మా ఇండ్ల కమిటి సభ్యులు బిర్రు యాకయ్య, బిర్రు చంద్రయ్య, పురుగుజ కవిత, సోమల కుమార్, నల్లబెల్లి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు జక్కి గోపాల్ ,గిరగోని యాదగిరి, సంపత్ రావు పోల్సాని దేవేందర్ చిన్నబోయిన వెంకన్న బిర్రు చందర్ గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**• వరంగల్ నుండి హైదరాబాద్ వరకు పుష్-పుల్ రైలు సర్వీసును ప్రారంభించాలని కోరిన ఎంపీ డా.కడియం కావ్య • ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని కోరిన ఎంపీ • పుష్-పుల్ రైలు వరంగల్ నుండి ప్రారంభిస్తే వేలాదిమంది ప్రయాణికులకు లబ్ధి • ప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అభ్యర్థించిన ఎంపీ**

**• వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి**



**హనుమకొండ, ఏప్రిల్ 4 :** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను శుక్రవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిసి, పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్ - పుల్ రైలును వరంగల్ నుండి హైదరాబాద్ వరకు నడపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. వరంగల్ నుండి నిత్యం వేలాది మంది ప్రయాణికులు - విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, కార్మికులు వారి ప్రయాణ అవసరాల కోసం రైలు సేవలపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్ నుండి హైదరాబాద్ మార్గంలో నడిచే చాలా ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్లలో సాధారణ కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసి ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. చాలా మంది ప్రయాణికులు రిజర్వ్ చేసిన టిక్కెట్లను కొనుగోలు చేయడం లేదా ఆర్టీసీ బస్సులపై ఆధారపడడంతో ముఖ్యంగా బలహీన వర్గాల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వరంగల్ మరియు హైదరాబాద్ మధ్య పుష్-పుల్ లోకల్ రైలు సర్వీసును తక్షణమే ప్రారంభించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభ్యర్థించారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో ఉద్యోగు లను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, వారి తరలిం పు నిలుపుదల చేయాలని, అలాగే ప్రస్తుతం కాజీపే టలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.



## గ్రూప్ 1 టాపర్ కన్నం హరిని అభినందించిన ఉపాధ్యాయులు..

**కరీంనగర్,ఏప్రిల్4:** గ్రూప్ వన్ ఫలితాలలో 55వ ర్యాంకు వరకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయిన కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ విద్యానగర్ కు చెందిన ఉపాధ్యాయులుకన్నం రమేష్, జ్యోతి దంపతుల కూతురు కన్నం హరిని విద్యానగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు , పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు మానువాడ శంకర్, పి ఆర్ టి యు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు దొమ్మాట కరుణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరుశరాములు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిణి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ



**గంగాధర, ఏప్రిల్ 4 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఈరోజు గంగాధర మండలం పత్తికుంటపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించినైనది. ఈ సందర్భంగా గర్భవతులకు బాలింతలకు తల్లులకు పిల్లలకు అందరికీ పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించనైనది. ఆకుకూరలు కూరగాయలు పప్పులు, పండ్లు, పాలు గుడ్లు మాంసం చికెన్ చేపలు అన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని చెప్పనైనది. ఈరోజు అంగన్వాడీ కేంద్రంలో CBE ఈవెంట్స్ నిర్వహించ నైనది . ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించ నైనది, ఈ కార్యక్రమంలో ICDS సూపర్వైజర్ రేణుక, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ఆయా గౌతమి,ఆశా వర్కర్, తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గందె కల్పన...



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 4:** మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకురాలు గందె కల్పన నాయకత్వంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే ఉన్న బాధితులు అత్యవసర చికిత్సలకై సాయం కోసం సీఎంఆర్ఎఫ్ అభ్యర్థిస్తూ ఉంటారు, వారికి ఖరీదైన వైద్యం అవసరమయ్యే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు సిఫారసు మేరకు మన ప్రభుత్వము సాయం అందిస్తుంది. అందులో భాగంగా ఈరోజు చెక్కులు పొందిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట రాజ్ కుమార్, శ్రీవాణి పాల్గొన్నారు.

### తాత్కాలికంగా సమ్మె విరమించిన కార్మికులు...

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 4:** కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి హామీ మేరకు సమ్మెను మంగళవారం వరకు వాయిదా వేస్తున్నట్లు హాస్పిటల్స్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్. అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. మూడు రోజులలో వేతనాలు ఇస్తానని హామీ మేరకు సమ్మె విరమించినట్లు తెలిపారు, వేతనాలు చెల్లించకపోతే మళ్ళీ సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.



## హిందూ సామ్రాజ్య స్థాపకుడు ,ఓటమి ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్...

- వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన బొంతల కళ్యాణ్ చంద్ర...



**కరీంనగర్,ఏప్రిల్4:** హిందూ సామ్రాజ్య స్థాపకుడు , హైందవ వీరత్వానికి ప్రతీక , ఓటమీ ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా ప్రాంగణం వద్ద చిత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి కళ్యాణ్ చంద్ర ఘన నివాళులు అర్పించి మాట్లాడారు.మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించి, హైందవ ధర్మ రక్షణ, స్థాపన కోసం వీరోచిత పోరాటాలు చేసిన ధీరుడు , యోధులు , మహనీయులు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. శివాజీ అవలంబించిన యుద్ధ నైపుణ్య వ్యూహాలతో సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేసి , వందలాది కోటలు తన ఆధీనంలో ఉంచుకొని , లక్షలాదిమందితో సైన్యాన్ని తయారు చేశారని తెలిపారు. కొండలపై సాంకేతిక విలువలతో శత్రు దుర్భేద్యమైన కోటలను నిర్మించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ ప్రపంచ ఖ్యాతిని సొంతం చేసుకున్నారన్నారు.

## కోల్ ఇండియా డ్రెస్ కోడ్ కమిటీ సమావేశంలో నిర్ణయాలు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అమలు చేయాలి

- సంవత్సరానికి 10,500 కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలి.
- ప్రతి నెల వాషింగ్ అలవెన్స్ 185 రూపాయల చెల్లించాలి.
- కోల్ ఇండియాలో తీసుకున్న నిర్ణయాలను ప్రతి టెండర్లలో పొందుపరచాలి.
- PSCWU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్.




**రామగుండం,ఏప్రిల్4:** బొగ్గు ఉద్యోగులు మరియు అధికారుల డ్రెస్ కోడ్ నిర్ణయించడానికి ఏర్పడిన కమిటీ సమావేశం ఏప్రిల్ 2వ తేదీ బుధవారం ఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్లో జరిగింది.జనరల్ అసిస్టెంట్ నుండి చైర్మన్ కోల్ ఇండియా వరకు ఒక డ్రెస్/ఒక రంగు ఉండాలి.పురుషులకు నేవీ బ్లూ ప్యాంటు, స్కై బ్లూ షర్ట్, మహిళా సిబ్బందికి మెరూన్ కలర్ కుర్తీ, నల్ల సల్వార్ మరియు దుపట్టా, అంచుతో మెరూన్ బ్యాక్గ్రౌండ్ చీర, నల్ల బ్లౌజ్.కాంట్రాక్టు కార్మికులకు కూడా దుస్తుల కోడ్ వర్తింపజేయాలనీ, టెండర్ నిబంధనలలోనే దీనికి నిబంధన ఉండాలనీ నిర్ణయించడం జరిగింది.దుస్తుల ధరను అందరికీ ముందుగానే అందుబాటులో ఉంచాలి. ఆ తర్వాత కార్మికుడు దుస్తులు కొనుగోలు చేసి బిల్లు సమర్పించాలి.బట్టలను యాజమాన్యం కొనుగోలు చేయకూడదు, లేకుంటే నాణ్యతను కాపాడుకోవడం కష్టమవుతుంది.అతనికి వాషింగ్ అలవెన్స్ కూడా ఉండాలి.పైన పేర్కొన్న అంశాలన్నీ దాదాపుగా అంగీకరించబడ్డాయి. మీకు నచ్చిన విధంగా డ్రెస్ ఫాబ్రిక్ లేదా రెడీమేడ్ కొనుగోలు చేయవచ్చు. మీరు ఏదైనా నిర్దిష్ట కంపెనీ/ఫాబ్రిక్ నుండి మాత్రమే వస్త్రాన్ని కొనుగోలు చేయాలి. రేమండ్, రామ్‌రాజ్ కాటన్, అరవింద్ లిమిటెడ్, లూయిస్ ఫిలిప్, వర్ధమాన్ టెక్స్‌టైల్, బ్లాక్ బెర్రీ, విస్పాన్ ఇండియా, ట్రైడెంట్ గ్రూప్ మొదలైన వాటి నుండి దుస్తులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.మహిళల చీర లేదా సూట్ మరియు చెప్పులు మొదలైన వాటికి సాక్స్‌తో కూడిన రెండు సెట్ల డ్రెస్ షూలు. సం.రానికి ఒకసారి రూ.10500.00 వాషింగ్ అలవెన్స్ నెలకు రూ.185.00 రూపాయలు చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించింది. కోల్ ఇండియాలో డ్రెస్ కోడ్ పై తీసుకున్న నిర్ణయాలను సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కూడా అమలు చేయాలని, ప్రతి టెండర్లలో పొందుపరచాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఐక్యత లేకనే ఆగం: బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు చిరంజీవులు

**ఢిల్లీ పార్లమెంట్ కాన్ఫరెన్స్ హాల్, ఏప్రిల్ 4 :** బీసీల రిజర్వేషన్లు పెంచాలన్నది ధర్మబద్ధమైన డిమాండ్ అని, మనం ఐక్యంగా లేకనే ఆగం అవు తున్నామని, రాజకీయ పార్టీలు బీసీలను ఓటర్లగానే వాడుకుంటున్నారని, వారి సమస్యలపై చిత్తశుద్ధి లేదని. దళితులలో ఐక్యత మెండుగా ఉంది కావున క్రిమి లేయర్ బిల్లును ఎదురు కొని ప్రభుత్వం విరమించు కునేలా చేయ గలిగారని, బీసీ సంఘాలన్నీ కూడా ఏకమై సమైక్య శక్తిగా ముందుకు పోవాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపకులు చిరంజీవులు అన్నారు. శుక్రవారం నాడు ఢిల్లీలోని కాన్స్టి ట్యూషన్ క్లబ్లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ యూనియన్ మరియు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో కిరణ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన "నేషనల్ డైలాగ్ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అండ్ ఓ బి సి రిజర్వేషన్స్" కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిషన్ చైర్మన్ మనవడు సూరజ్ మండల్ , తమిళనాడు డిఎంకె పార్లమెంట్ సభ్యులు విల్సన్ , తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆలిండియా ఓబీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆళ్ల రామకృష్ణ, రషీద్ ద్రవిడ, లతో పాటు కుల గణన సాధన సమితి కన్వీనర్ డాఎం పరికిపండ్ల అశోక్ పాల్గొనగా, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.




## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్...

- రాజ్యాంగ పరిరక్షణ యాత్ర





**కరీంనగర్ రూరల్,ఏప్రిల్4:** భారతరాజ్యాంగం పట్ల ఢిల్లీ పార్లమెంటులో అనుచిత వాఖ్యలను ఖండిస్తూ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను అనుసరిస్తూనేడు మూడవ రోజున కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కరీంనగర్ రూరల్ మండలంలోని, బహదూరా?న్ పేట్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి అనంతరం పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుస్తు వారి సమస్యలను తెలుసుకుంటూ, గాంధీజి, అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమౌతుందని తెలుపుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన, ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి తెలియజేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆసంపెల్లి వాసు గ్రామ శాఖ అధ్యక్షులు బూర్గు తిరుపతి గౌడ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమం





**భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 4 :** కాటారం మండలంలోని కొత్తపల్లి, అంకుశాపూర్, మేడిపల్లి (బస్వాపూర్) గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది.ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ నాయకులు గ్రామ గ్రామానికి వెళుతూ"జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" యొక్క సందేశాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా జరిగిన సభల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించాలని పిలుపు నిచ్చారు.ఈ మూడు సూత్రాలపై దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏప్రిల్ 6 నుండి 12 వరకు...

- చేపట్టాల్సిన 9 కార్యక్రమాలపై బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రకటన విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు..

**కరీంనగర్,ఏప్రిల్4:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో భాగంగా ఈనెల 6 నుండి 12 వరకు కరీంనగర్ బిజెపి శ్రేణులు చేపట్టాల్సిన 9 అభియాన్ ప్రోగ్రాం వివరాలను తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు శుక్రవారం రోజున ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున జిల్లాలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో, (మండలాలు, గ్రామాలు, పోలింగ్ బూత్ కేంద్రాలు ) కార్యకర్తల ఇళ్లలో పార్టీ జెండాను ఎగురవేసి, ఫోటోలు సెల్ఫీలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. 6 నుండి 12వ తేదీ వరకు పార్టీ సూచించిన 9 అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలన్నారు. 1)దేవాలయం ,ఆస్పత్రులు, పాఠశాలలు లేదా వీధులలో స్వచ్ఛత అభియాన్ .2) వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు చెందిన పదిమంది లబ్ధిదారుల నివాసాలను సందర్శించి, సంభాషించడం, 3) అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, పశు వైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ కార్యాలయం లేదా ఏదైనా ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడం 4) సరస్సులు, చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు 5) బిజెపి జెండాలు పట్టుకుని పార్టీ కార్యకర్తలతో కలిసి అన్ని వీధుల్లో ఊరేగింపు 6) కుల పెద్దల ఇళ్ళ సందర్శన 7) సీనియర్ బిజెపి కార్యకర్తలు, ఎమర్జెన్సీ కాలంలో అరెస్ట్ అయిన వాళ్లకు,కర సేవకులకు సన్మానాలు 8) బూత్ కమిటీ సమావేశం 9) గ్రామస్తులు లేదా బస్తీ వాసులతో సాయంత్రం రచ్చబండ కార్యక్రమాలు చేపట్టాలని ఇట్టి ప్రకటన ద్వారా సంకినేని వెంకటేశ్వరరావు సూచించారు.



తెలుగు-వెలుగు
శనివారం, 05 ఏప్రిల్ 2025



# కెవైసిల పేరుతో గ్యాస్ ఏజెన్సీల దోపిడీ...

**● పట్టించుకోని అధికారులు ● టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి**



**జగిత్యాల,ఏప్రిల్4:** జగిత్యాల జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న కొందరు ఏజెన్సీల వారు కెవైసి, ఇతరత్రా కారణాల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్యాస్ ఏజెన్సీల వారు కెవైసీ, కొత్త పాస్ బుక్ ల పేరుతో, సిలిండర్లు ఇంటికి సప్లై చేసే రవాణా ఖర్చుల పేరుతో విచ్చల విడిగా దోపిడీ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇంటికి గ్యాస్ బుడ్డి సరఫరా చేసినందుకు పట్టణ ప్రాంతాలలో రూ.20 నుండి 30 వరకు, గ్రామీణ ప్రాంతాలలో రూ.50 కి పైగా అధికంగా దోచుకోవడం జరుగుతుందన్నారు. ఇంత దోపిడీ జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీల వారు ప్రత్యేకంగా పని గట్టుకొని ప్రత్యేక టెలికాలర్స్ ను ఏర్పాటు చేసుకొని ఫోన్ కాల్స్ చేయించి వారి ఏజెన్సీ కార్యాలయాలకే వినియోగదారులను పిలిపించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కెవైసి పేరుతో రూ.150 నుండి 200 వరకు, రబ్బర్ ట్యూబ్ మార్పిడి పేరుతో రూ.500 వరకు, ఇంటికి వచ్చి గ్యాస్ సిలిండర్, రెగ్యులేటర్ చెక్ చేయకున్నా చేసినట్లు ఆఫీసుల్లోనే ఫామ్స్ నింపుకొని సర్వీస్ చార్జీల పేరుతో మరింత దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కొత్త డొమెస్టిక్ గ్యాస్ కస్టమర్ కార్డుల పేరుతో కూడా అదనంగా రూ.150 నుండి 200 వరకు వినియోగ దారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తనతో పలువురు బాధితులు వాపోయినట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ దోపిడీని అరికట్టాలని, దోపిడీకి గురైన వినియోగ దారులకు తిరిగి డబ్బులు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో బాధిత ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. వంట గ్యాస్ వినియోగ దారులు ఎవరైనా ఇలాంటి దోపిడీకి, ఫోన్ కాల్స్ కు గురైతే స్థానిక తహసీల్దార్ లకు, ఆర్డివో లకు, జిల్లా కలెక్టర్ కు లేదా 1906 టోల్ ఫ్రీ, 18002333555 నంబర్ లకు కూడా పిర్యాదు చేయవచ్చునని చుక్క గంగారెడ్డి సూచించారు.

# సన్న బియ్యం పథకం దేశంలోనే బృహత్తరం.. చారిత్రాత్మకం.. ధనికులు తినే బియ్యం పేదలకు అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డిది..

**● డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్...**



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 4:** దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రారంభించి చరిత్ర సృష్టించారని డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధనికులు తినే బియ్యాన్ని పేదలకు అందిస్తూ వారి కడుపు నింపుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. నాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీ రామారావు మొదట పేదల ఆకలి తీర్చారని, ఆ తర్వాత మళ్లీ పేదల ఆకలి తీరుస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో వేలాది కోట్ల రూపాయల దొడ్డు బియ్యం అక్రమార్కుల పాలైందని, ప్రజలు తినకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసిందని చెప్పారు. ఒకవైపు పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతోనే సన్న బియ్యం పథకానికి సీఎం రేవంత్ రెడ్డి రూపకల్పన చేశారని, దీంతోపాటు అక్రమార్కుల ఆట కట్టించేందుకు సైతం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇక అక్రమార్కుల ఆటలు సాగవని, సంపూర్ణంగా పేద ప్రజలు సన్నబియ్యాన్ని వండుకొని తింటున్నారని, ప్రతిరోజు రేషన్ షాపులు కిటకిటలాడుతున్నాయని పేర్కొన్నారు. సన్న బియ్యం పథకంతో ప్రజల గుండెల్లో రేవంత్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని ఆనందం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో అద్భుతమైన పథకాన్ని ఆవిష్కరించి పేదల మనసు గెలుచుకుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీ పేదవాడికి సన్న బియ్యం అందించే సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోని, ప్రజల ముఖాలలో చెరగని చిరునవ్వును ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. సంపన్నులు తినే సన్న బియ్యం సామాన్యులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా రాష్ట్ర ప్రభుత్వంకే దక్కిందని, రాష్ట్ర ప్రభుత్వం పై అదనంగా వేల కోట్ల రూపాయల భారం పడుతున్నా ప్రజా సంక్షేమం కోసం భరిస్తుందన్నారు. అది కాంగ్రెస్ పార్టీ నిబద్ధత కు నిదర్శనమని, అంతేకాకుండా దీనితో మిల్లర్ల అక్రమాలకు తెరదించి అక్రమాలకు అడ్డుకట్ట వేసిందన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న ఆక్రమార్కులపై కొరడా ఝులిపించనుందనీ తెలిపారు. ఇదేకాక రాష్ట్ర ప్రభుత్వం మహిళా సమైక్య లకు చేయూత నందిస్తూ రైస్ మిల్లులను పెట్టించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. దీంతో అక్రమార్కుల ఆటలు ఇక సాగవని సిరాజ్ హుస్సేన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూ ఓ వైపు ఇంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ పేదల సంక్షేమానికి కృషి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌కి పేద ప్రజలంతా నిరంతరం అండగా నిలవాలని సిరాజ్ హుస్సేన్ కోరారు.

# నేడు జగ్జీవన్ రామ్ జయంతి

**● దళితుల కోసం పోరాడిన మహనీయుడు అణగారిన వర్గాన్ని అభ్యున్నతికి తీసుకువచ్చి పోరాడిన యోధుడు**

**● జనం కోసం పేరు తెచ్చుకున్నాడు జగ్జీవన్ రామ్**



**తొర్రూర్ ప్రతినిధి, ఏప్రిల్ 4 :** 1908 ఏప్రిల్ 5న బీహార్ లో జగ్జీవన్ రామ్ జననం. తన 50 ఏళ్ల జీవితం రాజకీయం పోరాటానికి అంకితం చేశారు. 1919లో ప్రాథమిక విద్యను పూర్తి చేసి 1920లో పాఠశాల విద్యను 1926లో మెట్రిక్ లెసన్ పూర్తి చేశారు జగ్జీవన్ రామ్. 1931లో కలకత్తా యూనివర్సిటీలో నుంచి బీఎస్సీ పట్టా పొందారు. సామాజిక ఉద్యమాలలో స్వతంత్ర పోరాటంలో భాగస్వాములయ్యారు. తన జీవితంలో 30 ఏళ్ల పాటు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత పదవులు పొందారు. గాంధీ మార్గంలో అహింస బాట పట్టిన బాబు జగ్జీవన్ రామ్ 1930లో సత్యాగ్రహ ఉద్యమం చేశారు. 27 ఏళ్ల వయసులో 1935 లో బీహార్ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. బీహార్ లో 15 సీట్లకు పోటీ చేసి అన్ని స్థానాలలో తన అభ్యర్థులను గెలిపించుకున్నారు. అప్పటినుంచి ఓటమి ఎరగని నాయకుడిగా 1986 వరకు 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా కొనసాగి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు జగ్జీవన్ రామ్. మొట్టమొదటిసారిగా కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. 1971 ఇండో పాకిస్తాన్ యుద్ధం సమయంలో రక్షణ మంత్రి పనిచేశారు.

# ఎన్నికల బరిలో నిలిచే న్యాయ వాదుల తుది జాబితా...



**కరీంనగర్,ఏప్రిల్4:** కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ కు ఈనెల 11 వ తేదీన జరగబోయే ఎన్నికలో నిలిచే అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారి కాసుగంటి మాధవ రావు విడుదల చేశారు. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణలు అనంతరం అధ్యక్ష పదవికి మల్లయ్య దయ్యాల, నాగరాజ్ లింగంపెల్లి, వేణు గోపాల్ కొరివి లు ఉపాధ్యక్షా పదవికి ప్రకాశ్ కొత్త, రమేశ్ చందా, శ్రీనివాస్ రావు పెంచాల, సయ్యద్ సాబిర్, జనరల్ సెక్రటరీ పదవికి అరుణ్ కుమార్ కందుల, భూమా చారి చెల్లోజు , కిరణ్ కుమార్ చంద్రపాటి, మల్లేశ్ బూడిద, ప్రదీప్ కుమార్ రాజ్ చాతురాజు లు, జాయింట్ సెక్రటరీ పదవికి దేవా కిషన్ సుంకే, శ్రీదర్ రావు సిరికొండ, శ్రీనివాస్ పెరుక లు, కోశాధికారి పదవికి సంపత్, ముద్దసాని, శ్రీదర్ కీర్తి, లైబ్రరీ సెక్రటరీ పదవికి మహమ్మద్ కబీరుద్దీన్, ప్రభాకర్ తుమ్మ, రాజేశ్ బోదపట్ల లు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి బలరాం గూగులోతు, సయ్యద్ మోబిన్ , మూడు సీనియర్ ఈ సి సభ్యులకు గాను ఏడుగురూ, మూడు జూనియర్ ఈ సి సభ్యులకు గాను ఏడుగురూ ఎన్నికల పోటిలో ఉన్నారు. మహిళ ప్రతినిధి పదవికి రజనీ గాంధీ శ్రీరామోజు ఒక్కరే నామినేషన్ వేశారని ఎన్నికల అధికారి కాసుగంటి మాధవ రావు పేర్కొన్నారు . ఉదయం 8.30 నిమిషాల నుండి మధ్యానం 3 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని, అదే రోజు రాత్రి ఫలితాల ను ప్రకటిస్తామని తెలిపారు.

# బయ్యారం మండలంలో ఉరుములతో కూడిన భారీ వర్షం

**● 112 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు ● పంట కల్లాలలో నీటి మునిగిన మక్క ● నష్టపోయిన అపరాల సాగుదారులు**



**బయ్యారం, ఏప్రిల్ 4:** మండలంలో గురువారం రాత్రి ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది.112 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. దీనితో మండలంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు అధికంగా ఉన్నారు. అకాల వర్షంతో చేను మీద మొక్కజొన్న, పంట కళ్ళల్లోకి వచ్చిన ధాన్యం అకాల వర్షంతో పూర్తిగా తడవడంతో మండల రైతులు నష్టపోయారు .మండలంలో వెంకట్రాంపురం పంచాయితీ లో నూర్పిడి చేసిన మొక్కజొన్న ధాన్యం కల్లాలలో పల్లపు ప్రాంతాలలో అరబోయడంతో సుమారుగా 300 క్వింటాలు నీట మునగ టం తో స్తానిక రైతులు తీవ్ర ఆవేధన వ్యక్తం చేశారు. అదేవిధంగా అపరాలు సాగు చేసిన రైతులు మినుము, పెసర,బొబ్బెర నూర్పుడికి సిద్ధంగా ఉన్న పంట, అకాల వర్షంతో తీవ్ర నష్టం చోటుచేసుకుంది .మిర్చి రైతులు గ్రేడింగ్ చేసే ప్రక్రియలో కల్లాలలో పంట ఉంచడంతో వర్షానికి తడిసి నష్టం వాటిల్లిందని సమాచారం.

# మా జీవితంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం

**● 15 సంవత్సరాల డీఎస్సీ కల సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీ**

**● ముఖ్యమంత్రి చిత్రపటానికిపాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు ● డీఈవో రవీందర్ రెడ్డికి బొకే అందిస్తున్న ఉపాధ్యాయులు**



**తొర్రూరు ప్రతినిధి ,ఏప్రిల్ 4 :** డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులు 15 సంవత్సరాల అనంతరం హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సుప్రీంకోర్టు నుండి ఫైనల్ తీర్పు వచ్చిన ఏ ప్రభుత్వం కూడా డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది హామీ ప్రకారమే మా జీవితాలలో వెలుగు నింపిన తెలంగాణ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి. ఫిబ్రవరి 8 ,2025 సంవత్సరం హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ను గౌరవించి ఈరోజు డీఎస్సీ 2008 సెలెక్టెడ్ అభ్యర్థులందరికీ కాంట్రాక్టు సెకండరీ గ్రేడ్ టీచర్స్( ఎస్ ,జి) ఉద్యోగాలు ఫిబ్రవరి 15 ,2025న ఇచ్చి మా జీవితాల్లో వెలుగు నింపారు. కాంట్రాక్టు ఉద్యోగస్తుల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గ ప్రభుత్వ సలహాదారులకు, సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.. ఏప్రిల్ 4 తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు డీఎస్సీ 2008 సాధన సమితి పత్రికా ప్రకటన ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు ఈ కార్యక్రమంలో భాస్కర్ ,రాజేందర్, శ్రీలత, బైరి స్వప్న. సురేష్ ,వెంకటేశ్వర్లు, పద్మ, జ్యోతి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలకుర్తి ఎమ్మెల్యే కార్యక్రమాల వివరాలు



**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 4:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ మండలాలలో పర్యటన కార్యక్రమాలను వెల్లడించారు. ఉదయం 10:00 గంటలకు కొడకండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణాలక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.10:30 గంటలకు కొడకండ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.11:00 గంటలకు పాలకుర్తి మండల కేంద్రంలోని మహర్షి విద్య మందిర్ పాఠశాలలో ఫ్రీ-గ్రాజుయేషన్ మరియు 30వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.మధ్యాహ్నం12:00 గంటలకు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్షి షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. 12:30 గంటలకు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. 02:00 గంటలకు రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం సహాయనిది చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. 03:00 గంటలకు పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ మరియు సీఎం సహాయనిది చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.. సాయంత్రం 04:00 గంటలకు తొర్రురు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.. 05:30 గంటలకు తొర్రురు పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ లో 35వ వార్షికోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు..



# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన వ్యవసాయ, రెవిన్యూ అధికారులు

**బయ్యారం,ఏప్రిల్ 4:** మండలంలో సంగ్య తండా, వెంకట్రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో రాత్రి కురిసిన అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి బి. రాంజీ, రెవిన్యూ అధికారి ఆర్ఐ నారాయణ పరిశీలించారు. రైతులు తమ మొక్కజొన్న పంటను ఎత్తైన ప్రదేశంలో అరపోసుకోవాలని సూచన చేశారు.రాబోయే రెండు రోజులు వర్షాలు ఉన్నందున టార్పాలిన్ కప్పుకొని ఉండాలని,తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవాలని రైతులకు వ్యవసాయ అధికారి రాంజీ సూచనలు ఇచ్చారు.

# గ్రీన్ స్టార్స్ యూత్ యువజన సంఘం భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి




**రామడుగు, ఏప్రిల్ 04:** రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని గ్రీన్ స్టార్స్ యూత్ యువజన సంఘం భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇట్టి విషయానికి సానుకూలంగా స్పందించి త్వరలోనే కట్టిఇస్తాను అని మాట ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ కార్యకర్తలు కత్తి మధుకర్ పొన్నం మహేష్ చొప్పదండి అనిల్ పూసాల వేణు దైవాల సాయి గ్రీన్ స్టార్ యూత్ ప్రెసిడెంట్ వెదిర మధు అబ్దుల్ నబి పాల్గొన్నారు.

# చిలుకోయలపాడు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే



**మహబూబాబాద్, ఏప్రిల్ 4 :** సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న కుమారుడు ఇటీవల అనారోగ్య కారణంతో హైదరాబాద్ నగరంలోని ఏఐజి హాస్పటల్లో చికిత్స పొందగా వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునుటకు డోర్నకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ విచ్చేశారు .అదేవిధంగా గ్రామంలోని ధరావత్ శారద అనారోగ్య కారణంతో మృతి చెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారిని ఓదార్చారు. వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, డోర్నకల్ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసం శేఖర్, సీరియల్ మండల పార్టీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు, వేల్పుల శ్రీను, గ్రామ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగటి ప్రభాకర్, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు పసలాది ఉప్పలయ్య,వార్డ్ మెంబర్లు మరియు యువజన నాయకులు గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పెండెల భద్రయ్య





**పరకాల, ఏప్రిల్ 4:** పరకాల బార్ అసోసియేషన్‌కు జరిగిన ఎలక్షన్ లో పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పెండెల భద్రయ్య ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పెద్దబోయిన వేణు ప్రకటించారు. ఇందులో ఉపాధ్యక్షునిగా కూకట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా మేకల శ్రవణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ గా దొగ్గేల రమేష్, ఆర్గనైజి ంగ్ కార్యదర్శిగా ఎండి సబీర్, కోశాధికారి గా రాహుల్, విక్రమ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుర్రం ప్రవీణ్ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి పెద్దబోయిన వేణు అధికారికంగా ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన ఓర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని తోటి న్యాయవాదులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ, ఏప్రిల్ 4 :** బాబూ జగ్జీవన్ రామ్ 186వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్మరించుకున్నారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఒక ప్రకటనలో అన్నారు. ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని, ఆయన సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమని అన్నారు. మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ చెప్పారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

# అంత్యక్రియలకు తప్పని కష్టాలు??...

### - పుట్టెడు దుఃఖంలో కష్టాలు తొలగవా?..



**రామడుగు, ఏప్రిల్0 4 :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని బేడబు డగజంగం కులస్తు లకు దహన కార్యక్రమాల నిమిత్తం గుండి రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 518లో రెండు ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం కేటాయించింది. ఈస్థలానికి స్పష్టమైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎవరైనా చనిపోతే అంతిమ సంస్కారాలు చేయడానికి పాడెను స్మశాన వాటికకు తీసుకు వెళ్లడానికి ఇతరుల పొలాల గట్ల వెంబడి అష్టకష్టాలు పడుతూ అంతిమ సంస్కారాలు నిర్వహించడం కష్టంగా మారింది. అంతిమ ఘడియల్లో స్మశాన వాటికకు స్పష్టమైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వారి కష్టాలు తెలపడానికి వర్ణణరహితంగా మారింది. గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని బేడ బుడగజంగా కులస్తులు వాపోతున్నారు. కొద్ది రోజుల క్రితం రామడుగు తహసీల్దార్ వెంకటలక్ష్మి స్మశాన వాటిక కోసం రహదారి విషయమై సర్వేయర్ ను తీసుకువచ్చి విచారణ చేపట్టి నెలలు గడుస్తున్నా సరైనా రోడ్డు మార్గం చూపించకపోవడంతో మాకు దిక్కెవరంటూ బేడ బుడగజంగ కులస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సర్వే జరిపి ఈసర్వే నంబర్ కి వెళ్లడానికి సరైనా రోడ్డు మార్గం కల్పించవలసినదిగా బేడా బుడగజంగం కులస్తు లు అధికారులను పత్రికా ముఖముగా వేడుకొనుచున్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి

### • అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి • విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి • జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

**మహబూబాబాద్ కలెక్టరేట్, ఏప్రిల్ 4 :** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు.ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని,గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను



మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మాపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి,ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు,తొర్రూరు, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి,ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న,వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పేద వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### • ప్రజా పంపిణీ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ..

### • సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి









**హనుమకొండ, ఏప్రిల్ 4 :** రాష్ట్రం లోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ.. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, బీద ప్రజలకు అండగా ఉంటున్న పార్టీ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్, చాగల్, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెద్దవాళ్ళు, పేదవాళ్ళు అనే తేడా లేకుండా దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అదనపు భారం పడుతున్న పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఇక పై రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకూడదు, దళారుల మాటలు నమ్మి సన్న బియ్యం అమ్ముకోకూడదని సూచించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు తినే బియ్యమే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది ఈ బియ్యాన్ని వండుకోవాలి, వాడుకోలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకునే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. గత 15ఏళ్లుగా నియోజకవర్గాన్ని పట్టించుకోని వారు ఈ రోజు ప్రెస్ మీట్లు పెట్టి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ. 800కోట్ల నిధులు తీసుకువచ్చి స్వయంగా ముఖ్యమంత్రి గారిని తీసుకువచ్చి శంకుస్థాపన చేయించానని తెలిపారు. రెండు సంవత్సరాలు తిరిగే లోగ స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే నని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "సీతారామచంద్రస్వామి" ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు...

### • నామాపూర్‌లో 40వ వార్షికోత్సవం...

### • ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ...



**జగిత్యాల, ఏప్రిల్ 04 :** జగిత్యాల జిల్లాపెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో ఈనెల ఐదు నుండి 7 వరకు జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. శనివారం స్త్రీమూర్తులచే కుంకుమ పూజ ఆదివారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం సోమవారం శ్రీ శ్రీ శ్రీ హరి మౌన స్వామి రోటి గూడెం వారి ఆధ్వర్యంలో అష్టాదశ 18 హోమ గుండాల గీత సంపూర్ణ హవన యజ్ఞం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుపబడును. మూడు రోజులు జరిగే ఉత్సవాలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ గోపు వీరారెడ్డి తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే కళ్యాణం ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. శనివారం కుంకుమ పూజలు201 కల్యాణోత్సవంలో కూర్చునే దంపతులు 1001 యజ్ఞం గుండాలపై కూర్చునే దంపతులు 501 రూపాయలు చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలి సింగ్‌ని కలసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### • వరంగల్ CGHS వెల్‌నెస్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించేందుకు వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలి



**హనుమకొండ, ఏప్రిల్ 4 :** కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ ను డిల్లీలోని వారి కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు. ఈ సందర్భంగా ఇటీవలే వరంగల్‌కు CGHS వెల్‌నెస్ సెంటర్ మంజూరు అయినప్పటికీ వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టకపోవడంతో సేవలు నిలిచిపోయాయని వివరించారు. CGHS వెల్‌నెస్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించేందుకు వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సుమారు 12,000 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందిన వారు CGHS వెల్‌నెస్ సెంటర్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ డా. కడియం కావ్య వివరించారు. వృద్ధ పెన్షనర్లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు మరియు రోజువారీ వైద్య సహాయం వారికి అవసరం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం వరంగల్ లో సీజీహెచ్ఎస్ కేంద్రం లేకపోవడంతో దాదాపు 350 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన వరంగల్‌లో CGHS వెల్‌నెస్ సెంటర్ యొక్క సేవలు అందించేందుకు అవసరమైన వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# తొర్రూరు డిపో ముందు ధర్నా చేస్తున్న పదవీ విరమణ ఆర్టీసీ ఉద్యోగులు

### • అలుపెరుగని పోరాటం మాది

### • ఆర్టీసీలో జీతం చేయించుకున్నారు

### • జీవితకాలం మీ చుట్టూ తిప్పుకుంటున్న అధికారులకు ఇది న్యాయమేనా?.

### • 24 వేల మంది గోస మీకు తగలక మానదు?





**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్రంలో టీ జి ఎస్ ఆర్ టి సి పదవి విరమణ పొందిన కార్మికులు ఉద్యోగులు శుక్రవారం అన్ని డిపోల ఎదురుగా ధర్నా నిర్వహించారు. వారి సమస్యల పరిష్కారం కోసం వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్లకు ఆర్టీసీ బస్సు భవన్లో వినతిపత్రాన్ని సమర్పించారు. 24 వేల మంది ఆర్టీసీ సంస్థలో శతాబ్ద కాలం సంస్థ అభివృద్ధి కోసం రక్తం చెమటగా మార్చిన కూడా వారికి రావాల్సిన న్యాయబద్ధమైన వాటిని ఇవ్వాలని కోరుతున్నారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ పెన్షన్ స్కీం లేదు. కేవలం పిఎఫ్ లో అంతర్భాగంగా ఉన్న ఈపీఎఫ్ స్కీన్ ద్వారా పొందే నామమాత్రపు పెన్షన్ పొందుతున్నారు. ఆర్టీసీ కార్మికులు రిటైర్డ్ అయిన తర్వాత ఆర్టీసీ యాజమాన్యం నుండి తమకు ఇచ్చే అదనపు ఆదాయాలు ఏమీ లేవు. ఈపీఎఫ్ లో దాచుకున్న సొమ్ము. పదవి విరమణ పొందిన నెల జీవితం. ఎస్ బి టి లో తాము జమ చేసిన సొమ్ము డబ్బులు వడ్డీతో ఇవ్వాలి, 300 లోపు లీవ్ ఎన్కాష్మెంట్ చేసి డబ్బులు పొందడం వేతనం ఒప్పందం సమయంలో రావలసిన అరి యన్స్ . సిసిఎస్ లో ఉద్యోగి దాచుకున్న డబ్బులు తిరిగి పొందటం. ఇవన్నీ ఆర్టీసీ అధికారులు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బాకీలు సొమ్ము అధికారులచేతుల నుంచి ఇవ్వటం లేదు, జేబులో నుండి ఎలాంటి సొమ్ము కూడా ఇవ్వటం లేదు మేము కష్టపడిన సొమ్మును మాత్రమే మాకు ఇవ్వాలని కోరుతున్నాం. వచ్చే సొమ్ము రాకపోవడంతో కుటుంబ పోషణ భారం అవుతున్న అధికారులలో మాత్రం చల ఐం లేదు. మీకు ఇలాంటి పరిస్థితి ఎదురవుంటే మీరేం చేస్తారు?. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని మాకు రావలసిన డబ్బులు చెల్లించే విధంగా చూడాలని వేడుకుంటున్నాను.

# మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

**• మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది**
**• మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**పరకాల, ఏప్రిల్ 4 :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర మండలాలకు సంబంధించి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి మాటల వరకే పరిమిత కాకుండా మహిళా సాధికారత విషయంలో నేనున్నా అంటూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు అందరూ కూడా ఓరుగల్లు పట్టణానికి సంబంధించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి పాలసీ విధానాలతో ప్రజలకు ఉపయోగపడే ప్రగతిశీల కార్యక్రమాలను ఖచ్చితంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వము వచ్చిన తర్వాత 57వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయం మీ అందరికీ తెలుసేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారిని చేస్తామన్నప్పుడు కొందరు అవహేళన చేసి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ మహిళా వడ్డీ లేని రుణాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలి ఆ ప్రయత్నంలోనే మరొక సంకల్పం చేపట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. మహిళలకు ఏదైనా పనిని అప్పగిస్తే విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారు అనే గట్టి నమ్మకంతో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు స్వయం ఉపాధి పథకాలను పెద్ద ఎత్తున తీసుకెళ్దామన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిద్దామన్నారు. పదిమంది కలిసి మధ్యస్థాయి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలో సంబంధించిన పారిశ్రామికవేత్తలతో మాట్లాడి శిక్షణ పొందిన వాళ్లు ఉపాధి అవకాశాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రాలను నడుపుతున్న దాంట్లో నైపుణ్యాన్ని పెంచుకొని ఇక్కడే ఉపాధి పొందే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో మీకు కూడా శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి కూడా పెద్ద ఎత్తున మహిళలను ఆర్థికాభివృద్ధిలో నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, డెయిరీ పరిశ్రమ ఏర్పాటుచేసి పాల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళ్తామ న్నారు. వీటి ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధితో పాటు ఆర్థిక పురోగతి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ఒక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే యోచిస్తున్నారని అన్నారు. పరకాల ఒక ప్రధానమైన కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వాణిజ్య కేంద్రంగా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరూ మీ వైపు చూస్తున్నరని, మీరు క్రియాశీలకంగా పని చేస్తారని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనము ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క ఉత్పత్తి దేశ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి వారి ఉద్యోగాలు మాకు కావాలి అన్నప్పుడు వారే మీ దగ్గరికి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి గ్రామీణ ప్రాంతంలో మీ ఇంటి దగ్గరే ఉద్యోగ అవకాశాలు ద్వారా పదిమందికి మేలు చేయాలన్నారు. కొత్తతరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మరొక పథకం రాజీవ్ యువ వికాసం తీసుకువచ్చిందన్నారు. రాజీవ్ వికాసం పథకానికి సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రావడం సంతోషకరంగా ఉందన్నారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలలో మంత్రి శ్రీధర్ బాబు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే తానే స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ఇద్దరూ కూడా పరకాల నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో సహకరిస్తున్నారని, ఈ సందర్భంగా ఇరు జిల్లాల కలెక్టర్లకు మనస్పూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. మహిళలు అంటే తనకి ఎంతో ఎక్కువ గౌరవమని అన్నారు. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి మండలంలో మండల బిల్డింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా పాకాల మహిళా బ్యాంక్ అని దేశంలోనే ఫస్ట్ టైం డ్వాక్రా గ్రూపులతోటి మహిళా బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గ పరిధిలో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం రెండు సెంటర్స్ ఏర్పాటు చేసుకున్నామని, ఇంకొకటి పరకాలలో ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో అన్ని శాఖల అధికారులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. పాల ఉత్పత్తి రంగంలో రైతులను ప్రోత్సహించేందుకు రైతులను శిక్షణ కోసం ముల్కనూరు డెయిరీ లో బ్యాచుల వారీగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 54 గ్రూపులు రిజిస్ట్రేషన్ కూడా అయిపోయిందన్నారు. ఇంట్లో ఆడబిడ్డ సంపాదించడం నేర్చుకుంటే కుటుంబం మొత్తం బాగుపడుతుందని, మీరు పునాది ఎంత బలంగా చేసుకుంటే మీ పిల్లలు భవిష్యత్తు అంత బలంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50వేల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు వివిధ యూనిట్ల నెలకొల్పి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు సబ్సిడీని అందజేస్తుందని, రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నారు కనుక ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివిధ కంపెనీల వారితో సమావేశమై మహిళలకు ఉపాధి విషయమై మాట్లాడారని పేర్కొన్నారు. కుట్టు శిక్షణలో నైపుణ్యం కలిగిన మహిళలకు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. దాదాపు పదివేలు కంటే ఎక్కువ మందికి ఉద్యోగం కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం నాలుగు సెంటర్స్ ఏర్పాటు చేసి అక్కడ కావాల్సిన సదుపాయాలు అన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ఇతర మండలాల్లో కూడా ఇలాంటి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎవరైతే శిక్షణ పొందుతున్నారో కంప్లీట్ 30 రోజులు వాళ్ళు వదలకుండా ట్రైనింగ్ తీసుకోవాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ పరిధిలో కుట్టు శిక్షణ కేంద్రాలను మార్చి 8 నాడు సంగెం, గీసుకొండ మండలాల్లో రెండు శిక్షణా కేంద్రాలని ప్రారంభించుకున్నామని అన్నారు. కుట్టులో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీంట్లో ఫోర్ వీక్స్ లో ఫస్ట్ వీక్ బేసిక్ ట్రైనింగ్ అనేది ఇచ్చారని, ఇందులో నార్మల్ స్టిచ్చింగ్ మిషన్స్ మీద ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత రిమైనింగ్ త్రీ వీక్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ అండ్ డిఫరెంట్ టైప్స్ ఆఫ్ స్టిచింగ్ నుంచి మహిళలకు మాస్టర్ ఫైనర్ల ద్వారా శిక్షణనిచ్చినట్లు తెలిపారు. అడ్వాన్స్ ట్రైనింగ్ ఏదైతే అవసరమో ఆ కంపెనీలో ఉద్యోగం పొందడానికి దానిమీద బేసిక్ ట్రైనింగ్ అండ్ అక్కడ ఉద్యోగం పొందితే ఎలాంటి ఫెసిలిటీస్ ఉంటాయి ఇలాంటి బేసిక్ నాలెడ్జ్ వాళ్లకి ఇచ్చారని పేర్కొన్నారు. సార్ అండ్ ఇది అయిన తర్వాత లాస్ట్ వన్ టు డేస్ వాళ్ళకి అసెస్మెంట్ అనేది తీసుకున్న తర్వాత షార్ట్ లిస్ట్ అయిన పీపుల్ నుంచి ఒక 20 మందిని సెలెక్ట్ చేశారని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ వరంగల్ డిఆర్డిఓ లు మేన శ్రీను, కౌసల్యా దేవి, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది




**• రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి • పెట్టుబడులు, పరిశ్రమల రాకతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు • వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**పరకాల, ఏప్రిల్ 4 :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళా ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమంది కి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసిన






పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు



# ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !




జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్యాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది.చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పొగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం



చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వటంల్గ÷జ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది.ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరను బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాథలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు తోణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు–కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ద పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జిఎస్టీ వస్తుందంటే..అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి. యువత పెడదారి పడుతున్న వేళ కఠిన నిర్ణయాలకు పూనుకోవాలి.

# అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

- ఇప్పటికే వేయి కార్డులు జారీ అయినట్లు సమాచారం
- ట్రంప్ విధానాలతో హెచ్-1 వీసాదారుల్లో భయం
- దేశం విడిచి వచ్చేందుకు వెనుకంజ




**వాషింగ్టన్,ఏప్రిల్4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ–5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడ యిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ–5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ–5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు–బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు– ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ–వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు– తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది. అమెరికా పౌరులు మినహా, మిగతా అందరూ అక్రమ వలసదారులే అన్న భావన అక్కడ నెలకొని ఉందని భారతీయ వలసదారులు చెబుతున్నారు. దీంతో తాము ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలన్నీ వెంట తీసుకెళ్తు న్నామని చెప్పారు.

# దిగ్గజ నటదర్శకుడు మనోజు కుమార్ కన్నుమూత






- ధేశభక్తిని పెంపొందించే చిత్రాలతో పేరు ప్రఖ్యాతులు
- నివాళి అర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు
- సంతాపం తెలిపిన ప్రధాని మోడీ

**ముంబై,ఏప్రిల్4:** మరోతరం అంతరించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో దేశభక్తిని చాటిన దిగ్గజ బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ మనోజ్‌కుమార్(87) కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు, వయోభారంతో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉపకార్, రోటీ కపడా ఔర్ మకాన్, జై హింద్ సినిమాలకు మనోజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఆయన ఎక్కువగా దేశభక్తి చిత్రాలను రూపొందించారు. మనోజ్ కుమార్‌కు భరత్ కుమార్‌గాను చిత్ర పరిశ్రమలో పేరుంది. తన విలక్షణ నటన, దర్శకత్వంతో బాలీవుడ్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. మనోజ్‌కుమార్ మృతితో భారతీయ సినిమా ఒక యుగాన్ని కోల్పోయిందని పలువురు సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. మనోజ్ కుమార్ పూర్తి పేరు హరికృష్ణ గిరి గోస్వామి. 1937 జులై 24వ తేదీన బ్రిటిష్ ఇండియాలోని ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న అబాటాబాద్‌లో జన్మించారు. 1947లో దేశ విభజన సమయంలో ఆయన కుటుంబం భారతదేశానికి వలస వచ్చింది. 1992లో భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 2016లో ఆయనకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది, ఇది భారతీయ సినిమాకు అత్యున్నత పురస్కారం. మనోజ్ కుమార్ దేశభక్తి చిత్రాల ద్వారా యువతలో జాతీయ భావాన్ని పెంపొందించారు. మనోజ్ కుమార్‌ది చిరస్థాయిగా గుర్తుండిపోయే వ్యక్తిత్వం. 1999లో నటనకు ఆయన వీడ్కోలు పలికారు. మనోజ్ కుమార్ చిత్రాలు ఈనాటి యువతలోనూ ప్రభావాన్ని చూపిస్తున్నాయి . మనోజ్ కుమార్ సినిమాలు సందేశాలు, దేశ ప్రేమ, స్ఫూర్తితో వచ్చాయి. ఈ చిత్రాలు ఎన్నో తరాలను ఆకట్టుకున్నాయి. ఆయన అభిమానులు, సినీ ప్రియులు ముంబైలోని ఆయన నివాసం వద్దకు చేరుకుని చివరి వీడ్కోలు పలుకుతున్నారు. మనోజ్ కుమార్ మృతి చెందారనే వార్త తెలిసిన వెంటనే బాలీవుడ్‌తో పాటు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో స్పందించారు. మనోజ్ కుమార్ మృతి దేశానికి చాలా నష్టమని అన్నారు. ఆయన చిత్రాలు భారతీయ విలువలను, సంస్కృతిని ప్రపంచానికి చాటాయని కొనియాడారు. మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. నటుడు అక్షయ్ కుమార్ మనోజ్ కుమార్ తనకు దేశభక్తి చిత్రాల్లో స్ఫూర్తి అని.. ఆయన వారసత్వం ఎప్పటికీ ఉంటుందని అక్షయ్ కుమార్ పేర్కొన్నారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ

## - వైభవంగా గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి,ఏప్రిల్4:** తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం తరలివచ్చారు. దీంతో వైకుంఠ కాంప్లెక్స్ లోని 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. ఈ క్రమంలో టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం 12 గంటల సమయం పడుతుంది. ఇక, గురువారం శ్రీవారిని 58,864 మంది భక్తులు దర్శించుకున్నారు. 25,784 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.4.51 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.ఇదిలావుంటే తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం రాత్రి స్వామివారు అశ్వ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వస్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వ వాహనాధిరూఢడై భక్తులకు దర్శనమిచ్చి తద్వారా తన కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండమని నామ సంకీర్తనాద్యుపాయాలను ఆశ్రయించి తరించమని ప్రబోధిస్తున్నాడు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండ్ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను

**- ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ**

2025 ఐపీఎల్?లో ముంబయి ఇండియన్స్- లఖ్?నవూ సూపర్ జెయింట్స్ జట్లు శుక్రవారం తలపడనున్నాయి. ఈ మ్యాచ్?కు లఖ్?నవూ ఎకాన స్టేడియం వేదిక కానుంది. మ్యాచ్? కోసం ఇరు జట్ల ప్లేయర్లు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో లఖ్?నవూ జట్టు బౌలింగ్ కోచ్ జహీర్ ఖాన్?తో ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఇందులో రోహిత్ సీరియస్?గానే మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. 'చేయాల్సిన టైమ్?లో నేను అన్నీ చేశాను. ఇప్పుడు నేను ఏమీ చేయాల్సిన అవసరం లేదు' అని రోహిత్ జహీర్?తో అన్నాడు. అయితే ఈ మాటలు ముంబయి మేనేజ్?మెంట్?ను ఉద్దేశించే అన్నాడని నెటిజన్లు భావిస్తున్నారు. కెప్టెన్?గా ఉన్నప్పుడు జట్టుకు చేయాల్సిందంతా చేసేశాడు. ఇప్పుడు తాను ఏం చేయాల్సిన అవసరం లేదని జహీర్?తో చెప్పాడని అభిప్రాయపడుతున్నారు. కెప్టెన్సీ బాధ్యతలు లేవు కాబట్టి బ్యాటింగ్ మాత్రమే తన పని అంటున్నాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే 2024 సీజన్?కుగానూ రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను ముంబయి మేనేజ్?మెంట్? కెప్టెన్?గా నియమించింది. అప్పట్లో దీనిపై రోహిత్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో రోహిత్ ముంబయి జట్టును వీడతాడని ప్రచారం జరిగింది. కానీ, 2025 ఐపీఎల్?కు రోహిత్?ను ముంబయి 16.30 కోట్లకు రిటైన్ చేసుకుంది.

# ఐపీఎల్‌కు ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడు

- **మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర**
- **భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్**

వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యం చెలాయించాడు. ఐపీఎల్‌లోని చాలా రికార్డులు ఇప్పటికీ క్రిస్ గేల్ పేరు మీద నమోద చేయబడ్డాయి. 2013లో పుణె వారియర్స్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే ఓ బ్యాటర్ చేసి అత్యధిక స్కోరు. క్రిస్ గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. భారత క్రికెట్ గురించి క్రిస్ గేల్ కు చాలా వరకు తెలుసు. ఈ క్రమంలో క్రిస్ గేల్ కొంత మంది భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని క్రేజ్ గురించి కూడా క్రిస్ గేల్ మాట్లాడాడు. ఐపీఎల్‌కు ఎంఎస్ ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడని గేల్ చెప్పాడు. మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర అని అన్నాడు. వెస్టిండిస్ దిగ్గజం క్రిస్ గేల్ భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తూ ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. భారత క్రికెటర్ల రేటింగ్ ఇవ్వాల్సి వస్తే.." రుతురాజ్ గైక్వాడ్‌కు 7, యశస్వి జైస్వాల్‌కు 9, శుభ్‌మన్ గిల్‌కు 9 రేటింగ్ ఇస్తాను. సన్ రైజర్స్ హైదరాబాద్ కు అద్భుత ఆరంభాలు ఇచ్చిన అభిషేక్ శర్మకు 8 మార్కులు కేటాయిస్తా. కేఎల్ రాహుల్‌కు 8, సూర్యకుమార్ యాదవ్‌కు 9, హార్దిక్ పాండ్యాకు 7 మార్కులు ఇస్తాను. శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లకు చెరో 8 మార్కులు ఇస్తాను."అని క్రిస్ గేల్ వెల్లడించాడు. ఇదిలా ఉండగా.. లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎంఎస్ ధోనికి క్రిస్ గేల్ మద్దతు ఇచ్చాడు. ఐపీఎల్‌కు ధోని చాలా ముఖ్యమని క్రిస్ గేల్ అభిప్రాయపడ్డాడు. ధోనితో ఐపీఎల్ కు విలువ పెరుగుతుందని.. అతడు ఎంతకాలం ఆడాలనుకుంటే అప్పటిదాకా కొనసాగించాలని అన్నాడు. ఐపీఎల్ నుంచి ధోని తప్పుకోవాలని ఎవరూ అనుకోవద్దన్నాడు. గొప్ప వ్యక్తిపై మనం అలా స్పందిస్తే అభిమానులకు తప్పుడు సందేశం వెళ్తుందన్నాడు. తన జట్టును ఛాంపియన్ గా నిలిపిన ధోని ఒక వేళ టోర్నీ నుంచి నిష్క్రమిస్తే సీఎస్కే కాదు.. టోర్నీకి కూడా ఇబ్బందికరమేనని క్రిస్ గేల్ అన్నాడు. ధోని లాంటి వ్యక్తికి మీరు అలాంటి సందేశం పంపకూడదని.. ఎందుకంటే ధోని ఐపీఎల్‌కు చాలా విలువను తీసుకొచ్చాడని క్రిస్ గేల్ పేర్కొన్నాడు.9వ నంబర్ లో ధోనీ బ్యాటింగ్ కు రావడం గేల్ స్పందించాడు. ధోని ఎక్కడ ఆడినా అభిమానులు భారీగా వస్తారని.. ఇలాంటి వ్యక్తితో ఐపీఎల్ విలువ భారీగా పెరుగుతూనే ఉంటుందన్నాడు. ఇప్పటికీ ఎంఎస్ ధోని వికెట్ కీపింగ్ నైపుణ్యం అద్భుతమని చెప్పుకొచ్చాడు. ప్రతి ఒక్కరూ ధోని నైపుణ్యాలను చూడాలను కుంటారని.. ధోని 11వ స్థానంలో వచ్చినా ఇబ్బందేం లేదన్నాడు. ధోనిని మైదానంలో చూసేందు కే ఫ్యాన్స్ స్టేడియాలకు వస్తారని.. ధోని వల్లే ప్రేక్షకులు సీఎస్కేకు మద్దతు ఇస్తారని క్రిస్ గేల్ చెప్పుకొచ్చాడు.



# రేర్ టాలెంట్ బౌలర్ కమిందు మెండిస్

ఐపీఎల్లో గురువారం మ్యాచ్ లో అద్భుతం చోటు చేసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ అరంగేట్ర ఆటగాడు, కమిందు మెండిస్ జాదూ చేశాడు. శ్రీలంకకు చెందిన ఈ ఆల్ రౌండర్ కు విశేష ప్రతిభ ఉంది. రెండుచేతులతోనూ స్పిన్ వేయగల నైపుణ్యం అతని సొంతం. తాజాగా కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో తన మాయజాలాన్ని ప్రదర్శించాడు. అలాగే ఒక్క ఓవర్ వేసి అంగ్ క్రిష్ రఘువంశీ వికెట్ ను కూడా సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్లో ఎప్పటి నుంచో ఇలా రెండు చేతులతో వేస్తున్న కమిందు.. ఐపీఎల్లో మాత్రం తొలిసారి తన ఘనతను ప్రదర్శించాడు. ఇక ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన కమిందు.. లెఫ్ట్ హేండ్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కు కుడి చేతితోనూ, రఘువంశీకి ఎడమ చేతితోనూ బౌలింగ్ చేసి సానుకూల ఫలితాన్ని పొందాడు. ఇలా రెండు చేతులతోనూ బౌలింగ్ చేయడాన్ని అంబిడక్ట్రస్ బౌలింగ్ అని అంటారు. అయితే ఈమ్యాచ్ లో సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కేవలం ఒక్క ఓవర్ మాత్రమే కమిందుకు ఇవ్వడం విశేషం. ఇక కమిందు రెండు చేతులతోనూ బౌలింగ్ చేస్తున్న వీడియో తాజాగా వైరలైంది. ఇదేప్పుడు తాము చూడలేదని, కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు విపరీతంగా నెటిజన్లు చేస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో తన బ్యాటింగ్ ప్రతిభను కూడా కమిందు చాటుకున్నాడు. మూడు వికెట్లు పడటంతోనే ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే తను బ్యాటింగ్ కు వచ్చాడు. ఆ తర్వాత తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (19)తో 35 పరుగుల మంచి భాగస్వామ్యం ఏర్పాటు చేశాడు. ఇక కుదురుకున్నాక రెండు భారీ సిక్సర్లు కూడా బాదాడు. మొత్తానికి 20 బంతుల్లో 27 పరుగులు



చేసిన కమిందు.. ఒక ఫోర్, రెండు సిక్సర్లును తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో తను ఔటయ్యాడు. ఆల్ రౌండర్ గా తనకు మంచి భవిష్యత్తు ఉందని అభిమానులు పేర్కొంటున్నారు. తనకు తరచూ తుదిజట్టులో చోటు కల్పించాలని సూచిస్తున్నారు. గత సీజన్ లో సంచనల బ్యాటింగ్ తో అల్లాడించిన సన్.. ఈ సీజన్ లో చతికిల పడుతోంది. తాజాగా వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1–29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక తమ తర్వాతి మ్యాచ్ ను హైదరాబాద్ లో గుజరాత్ టైటాన్స్ తో ఆదివారం (ఈనెల 6న) సన్ ఆడబోతోంది.

# కీలక వికెట్లతో సత్తా చాటిన వైభవ్ అరోరా

సన్ రైజర్స్ ఆటతీరు మారలేదు. వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1–29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంలో హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ కు శుభారంభం దక్కలేదు. వికెట్ కీపర్ బ్యాటర్ క్వింటన్ డికాక్ (1), సునీల్ నరైన్ (7) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (38)తో సత్తా చాటగా, అంగ్‌క్రిష్ రఘువంశీ మెరుపు ఫిఫ్టీ (32 బంతుల్లో 50, 5 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటాడు. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని ఇన్నింగ్స్ ను నిలబెట్టారు. వీరిద్దరూ వెనుదిరిగాకా వెంకటేశ్, రింకూ సింగ్ జోడీ కీలకదశలో చెలరేగి జట్టును భారీ స్కోరు అందించింది. వీరిద్దరూ ఐదో వికెట్ కు 91 పరుగులు జోడించారు. చివరి నాలుగు ఓవర్లలో 78 పరుగులు సాధించడంతో విన్నింగ్ స్కోరును కేకేఆర్ సాధించగలిగింది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన సన్ రైజర్స్ కు శుభారంభం దక్కలేదు. తొలి బంతినే బౌండరీకి తరలించిన ట్రావిస్ హెడ్ (4) ఆ తర్వాత బంతికే ఔటయ్యాడు. ఆ తర్వాత కాసేపటికే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ చెరో రెండు పరుగులు చేసి వెనుదిరిగారు. దీంతో 9–3తో సన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన పేసర్ వైభవ్ అరోరా కీలకమైన హెడ్, ఇషాన్ వికెట్లను తీశాడు. ఆ తర్వాత నితీశ్ రెడ్డి (19) , కమిందు మెండిస్ (27)తో కాసేపు వికెట్ల పతనాన్ని ఆపారు. అయితే శుభారంభం దక్కిన తర్వాత, చెత్త షాట్ తో నితీశ్ వికెట్ పారేసుకున్నాడు. ఆ తర్వాత కాసేపటికి కమిందు కూడా ఔటయ్యాడు. ఇక క్రీజులో హెన్రిచ్ క్లాసెన్ ఉన్నంత సేపు సన్ గెలుపు గురించి ఆలోచన కలిగింది. అయితే రెండు సిక్సర్లు కొట్టి, ఆఖరికి తను కూడా వెనుదిరగడంతో సన్ కు ఓటమి ఖాయమైంది. ఈ మ్యాచ్ లో భారీ పరాజయం పాలవడంతో పట్టికలో సన్.. పదో స్థానంలో సన్ నిలిచింది. వైభవ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.



# పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది

కథ మారలేదు.. తీరు మారలేదు.. మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడో మ్యాచ్ లోనూ హెూరీబుల్ గా ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసింది. కోల్ కతాలో గురువారం కోల్ కతా నైట్ రైడర్స్ తో ప్రారంభమైన మ్యాచ్ లో సన్ రైజర్స్ పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా విధ్వంసక ప్లేయర్లు ట్రావిస్ హెడ్ (4), అభిషేక్ శర్మ (2), ఇషాన్ కిషన్ (2) త్వరగా ఔటయ్యారు. దీంతో 9 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడింది. ఒక వైపు వైభవ్ అరోరా రెండు వికెట్లు తీయగా, హర్షిత్ రాణా ఒక వికెట్ తీశాడు. నిజానికి శ్రీలంక బ్యాటర్ కమింద్ మెండిస్ క్యాచ్ ను కేకేఆర్ ఆల్ రౌండర్ రసెల్ అర్నాల్డ్ వదిలెయ్యడంతో మరో వికెట్ పడకుండా ఎస్ఆర్ హెచ్ బతికి పోయింది. లేకపోతే నాలుగు వికెట్లు కోల్పోయి మరింత కష్టాల్లో పడిపోయేదే.. సన్ రైజర్స్ ఓటమికి ఇదే మెయిన్ కారణమనడంలో ఎలాంటి సందేహం లేదు.. టాపార్డర్ విఫలం కావడం జట్టు విజయవకాశాలను దెబ్బ తీస్తోంది. గత సీజన్లో అగ్రెసివ్ క్రికెట్ తో ఎంతో మంది అభిమానుల మనసు దోచిన ఎస్ఆర్ హెచ్ ఈసారి మాత్రం ఎదురీదుతోంది. ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్ ల్లో ఒక్కదాంట్లో గెలిచి, 3 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. నిజానికి తన పేరుకు తగ్గట్లు రాజస్థాన్ రాయల్స్ పై మాత్రమే భారీస్కోరు సాధించింది. 286 పరుగులతో సెకండ్ ఐపీఎల్ హయ్యేస్ట్ స్కోరు సాధించింది. ఆ తర్వాత 300 పరుగుల మార్కును క్రాక్ చేస్తుందా అని ఆశగా ఎదురు చూశారు. అయితే అప్పటి నుంచి సీన్ మారింది. లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పై బ్యాటింగ్ వైఫల్యం కనీసం రెండు వందల స్కోరును దాటలేక పోయింది. తాజాగా కేకేఆర్ చేతిలో 80 పరుగులతో ఓడిపోయింది. ఇక ఈ మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు సరిగ్గా 200 పరుగులు చేసింది. విధ్వంసక్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (29 బంతుల్లో 60, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) స్టన్నింగ్ ఫిఫ్టీతో అదరగొట్టాడు. గతేడాది మెగా వేలంలో రూ.23.75 కోట్లకు తనను కొనుగోలు చేసినందుకుగాను వెంకటేశ్.. కేకేఆర్ కు న్యాయం చేశాడు.

## ఐపీఎల్ నుంచి వైదొలిగిన
# కగిసో రబాడా

గుజరాత్? టైటాన్స్? జట్టుకు చెందిన బౌలర్ కగిసో రబాడా ఐపీఎల్? నుంచి వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సౌతాఫ్రికా పేసర్ స్వదేశం వెళ్లిపోయాడు. ఈ మేరకు గుజరాత్? టైటాన్స్ ఓ ప్రకటన విడుదుల చేసింది. అయితే రబాడ స్వదేశం నుంచి ఎప్పుడు తిరిగి వస్తాడో, జట్టుతో ఎప్పుడు చేరుతాడో మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2025లో గుజరాత్? టైటాన్స్? ఆడిన రెండు మ్యాచ్?ల్లో ఆడాడు రబాడా. ఈ రెండు మ్యాచ్?లో రెండు వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై 1/41, ముంబయి ఇండియన్స్‌పై 1/42 బౌలింగ్ గణాంకాల్ని నమోదు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్?లో రబాడకు అవకాశం రాలేదు. అతని స్థానంలో జట్టులోకొచ్చిన అర్షద్ ఖాన్ కీలకమైన విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు. రబాడ గైర్హాజరీలో జెరాల్డ్ కొయెట్జీ (దక్షిణాఫ్రికా) లేదా ఆల్ రౌండర్ కరీమ్ జన్నత్ (అఫ్గానిస్తాన్)ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే కివీస్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడాను గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ కెరీర్?లో రబాడాకు మంచి రికార్డు ఉంది. ఆడిన 82 మ్యాచ్?ల్లో 22.29 యావరేజ్?తో 119 వికెట్లు పడగొట్టాడు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ నాలుగో స్థానంలో ఉంది.


తెలుగు-వెలుగు



# దర్శకుడు బుచ్చిబాబుకు హనుమాన్ చాలీసా


**• బహుమతిగా అందించిన నటుడు చరణ్**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. ఉప్పెన చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సన దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌లో జరుగుతోంది. రామ్ చరణ్ కెరీర్ లో 16వ సినిమాగా వస్తోన్న ఈ సినిమాలు చరణ్ అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇటీవల చరణ్ బర్త్ డే నాడు రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. కాగా చరణ్ బర్త్ డే నాడు తన శ్రేయోభిలాషులకు ప్రత్యేక కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ నటిస్తున్న పెద్ది చిత్ర దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ దంపతులు 'హనుమాన్ చాలీసా పుస్తకాన్ని, హనుమంతుడి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ప్రియమైన బుచ్చి బాబు 'నా మనసులో నీకెప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆ హనుమంతుడి ఆశీస్సులు నీపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను' అని రాసిన లెటర్ ను జత చేస్తూ, శ్రీరాముల వారి పాదుకలను దర్శకుడు బుచ్చిబాబుకు పంపారు చరణ్ దంపతులు. ఆ





సంతోషకరమైన సందర్భాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ చరణ్ దంపతుల అద్భుతమైన బహుమతికి ధన్యవాదాలు. మీ ప్రేమ మరియు మద్దతుకు రుణపడి ఉన్నాను. హనుమంతుని ఆశీస్సులు మీతో ఉండాలని మరియు మీకు మరింత బలాన్ని మరియు శక్తిని ఇవ్వాలని కోరుకుంటు-న్నాను సార్. మీ విలువలు నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉంటాయి మరియు ఎల్లప్పుడూ స్థిరంగా మరియు వినయంగా ఉండాలని మాకు గుర్తు చేస్తాయని ఎక్స్ వేదికగా ఫొటోలను షేర్ చేసాడు బుచ్చి.




# పెద్ది మూవీ నుంచి ఫస్ట్ లుక్

గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టర్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం శ్రీరామినవమి కానుకగా స్పెషల్ అప్‌డేట్‌ను ఇవ్వబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షాట్(। ఎసష ఼ూరుష)ను శ్రీరామి నవమి కానుకగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించింది. ఈ విషయం తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటు-డు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నాడు.




# ఎంపురాన్ మూడో పార్ట్‌కు సిద్ధం

మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఎంపూరన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలు కొడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది. ఓ వైపు ఈ సినిమాను పలు వివాదాలు చుట్టు-ముడుతుండగా.. మరోవైపు మూడో పార్టుకు సంబంధించిన ఆసక్తికర వార్త వైరల్ అవుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మోహన్ లాల్ లీడ్ రోల్‌లో నటించగా.. పృథ్వీరాజ్ సుకుమారన్, మంజు వారియర్ కీలక పాత్రలు పోషించారు. అతి త్వరలోనే పృథ్వీరాజ్ సుకుమారన్ థర్డ్ పార్ట్‌ను మొదలుపెట్టేందుకు రెడీ అవుతున్నాడని..ఓ వార్త రౌండప్ చేస్తోంది. కాగా ఈ సారి థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో మరో క్రేజీ యాక్టర్ ఉండబోతున్నాడట. ఇంతకీ ఆ యాక్టర్ ఎవరో కాదు మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్. ఈ కథాంశం తీవ్రంగా ఉంటుందని, అబ్రహం ఖురేషి అలియాస్ స్టీఫెన్ నేడుంపల్లి అలియాస్ లూసిఫర్ 1982 లో ముంబైకి వచ్చి తన మాఫియా సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రయాణాన్ని ట్రాక్ చేసే థర్డ్ పార్టు ఉండబోతుందంటూ కథనాలు తెరపైకి వస్తున్నాయి.దీనికి సంబంధించి రెండో పార్టు చివరలో లీడ్‌పై హింట్ కూడా ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సారి ర3లో వివాదాలను నివారించడానికి మేకర్స్ స్క్రిప్ట్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- సమాచారం

# మూడేళ్ల తర్వాత ఫ్యాన్స్ మధ్యకి వస్తున్న ఎన్టీఆర్.. అంత సెక్యూరిటీ పెంచారా..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్‌డమ్ సంపాదించుకున్న ఎన్టీఆర్ దేవర సినిమాతో మంచి హిట్ కొట్టాడు. ఇక వార్ 2 చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. కొద్ది రోజుల క్రితం దేవర ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన జూనియర్ అక్కడ తెగ సందడి చేశాడు. జపాన్ ఫ్యాన్స్ తో కలిసి నానా హంగామా చేశాడు. ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ తెలుగు ఆడియన్స్ మధ్యకి వచ్చి చాలా రోజులు అవుతుంది. ఆర్‌ఆర్‌ఆర్ ఈవెంట్ తర్వాత బహిరంగంగా ఆయన ఎలాంటి ఈవెంట్‌కి హాజరు కాలేదు.



# మాలీవుడ్‌లో పోటాపోటీ

**• 10 మమ్మట్టి మూవీకి పోటీగా బాసిల్ మూవీ**




ఏప్రిల్ 10న తెలుగులోనే కాదు మాలీవుడ్‌లో కూడా భారీ పోటీ నెలకొబోతుంది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో తలపడబోతున్నాడు వర్సటైల్ యాక్టర్ బాసిల్ జోసెఫ్. డొమినిక్ ది లేడీ పర్స్ ఫ్లాప్ తర్వాత ఈ మలయాళ మెగాస్టార్ నుండి వస్తోన్న మూవీ 'భజూక. ఇటీవల విడుదల ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. గేమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న భజూక ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. చివరకు ఏప్రిల్ 10న థియేటర్లలోకి తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో ఢీ అంటే ఢీ అంటున్నాడు ఈ యంగ్ హీరో కమ్ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్. సూక్ష్మదర్శినీ, పొన్మన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామన్స్ చూపించిన బాసిల్ ఈసారి వెరైటీ-గెటప్‌లో కనిపించబోతున్న మూవీ మరణమాస్. రీసెంట్లీ- సినిమా -ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. కామెడీ కమ్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోతుంది మరణమాస్. ఈ సినిమాకు ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు మరో మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ బ్రదర్స్. ఇప్పుడు ఈ సినిమాను కూడా ఏప్రిల్ 10నే థియేటర్లలోకి తీసుకువస్తున్నారు. ఏప్రిల్ 14న కేరళ విషు ఫెస్టివల్‌ను టార్గెట్ చేస్తూ ఈ రెండు బొమ్మలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఈ ఇద్దరికీ సినిమా హిట్టు కొట్టడం కీలకం కూడా. తొలుత.. మరణమాస్‌ను కేరళ కొత్త ఏడాదినే తీసుకురావాలని ఫస్ట్ అనుకున్నారు. కానీ లాంగ్ వీకెండ్ కూడా కలిసొచ్చే అంశం కావడంతో ఏప్రిల్ 10న రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు. కానీ భజూకతో పోటీ-కి దిగడం ఇప్పుడు టూ ఫిల్మ్ పై ఎఫెక్ట్ చూపే అవకాశం కనిపిస్తోంది. మెగాస్టార్ వర్సెస్ యంగ్ హీరో పోటీలో ఎవరు విజేతలుగా నిలుస్తారో మరో వారం రోజుల్లో తెలుస్తుంది.

# మ్యాడ్ స్క్వేర్ ...లడ్డూ పాత్రలో విష్ణు

గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వినోదం పంచిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం కూడా ఘన విజయం సాధించింది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో నాగవంశీ నిర్మాతగా చేసిన మ్యాడ్ 2 మూవీ మార్చి 28న విడుదల చేశారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కించిన 75 కోట్లకు పైగా వసూళ్లు కలెక్ట్ చేసి 100 కోట్ల క్లబ్లో చేరే దిశగా అడుగులు వేస్తోంది.నార్నె నితిన్, సంతోష్ శోభన్, రామ్ నితిన్,విష్ణు లు కీలక పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్‌కి మంచి ఆదరణ లభిస్తుంది. అయితే మ్యాడ్ స్క్వేర్ చిత్రం లడ్డు గాడి పాత్ర చుట్టే తిరుగుతుంది. లడ్డు గాడి పాత్రలో విష్ణు అనే నటుడు నటించారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాల్లో లడ్డు పాత్ర బాగుంటుంది. లడ్డు పాత్రలో నటించిన విష్ణు అందరిని పడి పడి నవ్వేలా చేశారు. రెండు సినిమాల్లోనూ ఇతని పాత్ర బాగా వర్కౌట్ అయింది. అయితే ఇతను ఎప్పటు-÷-నంచో సినిమాల్లో ఉండగా, మ్యాడ్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. విష్ణు కూడా విజయ్ దేవరకొండ, తరుణ్ భాస్కర్, రాహుల్ రామకృష్ణ బ్యాచ్. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన సైన్మా షార్ట్ ఫిలిం లో నటించి మెప్పించాడు. అంతేకాదండోయ్ విజయ్ దేవరకొండ చదివిన డిగ్రీ కాలేజీలో విజయ్ కి సబ్ జూనియర్ లడ్డు పాత్ర పోషించిన విష్ణు. విజయ్ దేవరకొండ ఆయన చేసిన టాక్సీవాలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఈ విషయాన్ని చెప్పాడు. ఇతని పేరు విష్ణు.నా కాలేజీలో సబ్ జూనియర్. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడు ఇతను డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అయితే మేం కాలేజీ రోజుల్లో ఉన్న సమయంలో విష్ణు ఏం చేయాలి ఎలా చేయాలి అని ఎక్కువగా ఆలోచిస్తూ ఉండేవాడు. అప్పటికే మంచి ఫోటోగ్రాఫర్ అయిన విష్ణు.. అందరిని బాగా నవ్విస్తూ






ఉండేవాడు. అలా నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు. నేను నేను యాక్టర్ అయ్యాక విష్ణు టాక్సీవాలా సినిమాలో ఒక రోల్ కి పర్ఫెక్ట్ సెట్ అవుతాడు అనిపించి అవకాశం ఇచ్చాము.. లైఫ్ లో బాగా సెటిల్ అవుతాడు అని విజయ్ దేవరకొండ అప్పుడే చెప్పుకొచ్చాడు. విజయ్ చెప్పినట్టే విష్ణు ఇప్పుడు అప్రతిహతంగా సినిమాల్లో దూసుకుపోతున్నాడు.విష్ణు తొలుత షార్ట్ ఫిలిమ్స్‌లో నటించగా, ఆ తర్వాత ట్యాక్సీవాలా సినిమాతో నటుడిగా వెండితెరకి పరిచయం అయ్యాడు. అనంతరం రామన్న యూత్, మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్, కీడా కోలా, హ్యాపీ ఎండింగ్, సరిపోదా శనివారం, డార్లింగ్, మా నాన్న సూపర్ హీరో.. ఇలా అనేక సినిమాల్లో కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి ప్రేక్షకులని ఎంతగానో అలరించాడు. మ్యాడ్ సినిమాకి గాను లడ్డుకి ఫిలిం ఫేర్ అవార్డ్ కూడా దక్కింది. ఇతను నటు-డు మాత్రమే కాదు ఫొటోగ్రాఫర్ కూడా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే విష్ణు తను తీసిన ఫోటోలు అప్పుడప్పుడు పోస్ట్ చేస్తూ ఉంటాడు. డిగ్రీ చదువుతున్నప్పటి నంచి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ తో ప్రయాణం మొదలుపెట్టి ఇప్పుడు కమెడీయన్‌గా అదరగొడుతున్నాడు..

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656